ప్రజాశక్తి

శుక్రవారం 3 మే 2024 8 పేజీలు

గుంటూరు పల్నాడు

చిలకలూరిపేటలో వృద్ధుల అవస్థ

జొన్నా శివశంకరరావుకు స్వాగతం పలికి మద్దతు తెలుపుతున్న ప్రజలు

పండుటాకుల పడిగాపులు!

- పింఛను కోసం బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణం
- గంటల తరబడి క్యూలైన్లలో నిరీక్షణ
- సాంకేతిక సమస్యలతో బ్యాంకుల్లో సొమ్మురాక ఇబ్బందులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఎన్నికల నేపథ్యంలో సామాజిక పింఛన్ల పంపిణీపై ప్రభుత్వం ఒక్కో నెలలో ఒక్కో నిర్ణయం తీసుకోవడం వల్ల లబ్ధిదారులు పలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. గుంటూరు జిల్లాలో 2,61,598 మంది లబ్ధిదార్లు ఉండగా వీరికి ప్రతినెలా రూ.81,47,76,500 ప్రభుత్వం అందిస్తోంది. పల్నాడు జిల్లాలో 2,83,119 మందికి రూ.84,58,51,500 అందిస్తున్నారు. ఐదేళ్లుగా ప్రతి నెలా మొదటి వారంలో మూడు రోజుల పాటు పింఛను సొమ్ము ఇంటికి వచ్చి వాలంటీర్లు ఇచ్చేవారు. అయితే గత నెల, ఈ నెల పింఛన్ల కోసం వృద్ధులు, వికలాంగులు, వితంతువులు ఇబ్బందులు పడుతున్నారు. గతనెలలో సచివాలయాల వద్ద పంపిణీ చేయగా ఈనెలలో బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. దీంతో వృద్ధులు, మహిళలు బ్యాంకులకు వెళ్లి తమ పింఛను సొమ్ము డ్రా చేసుకోవడానికి తీవ్రంగా శ్రమించాల్సి వస్తోంది. లబ్ధిదారులు నివశిస్తున్న ప్రాంతానికి బ్యాంకులు దూరంగా ఉండటం, తీరా ఎదో వాహనం కిరాయికి మాట్లాడుకుని బ్యాంకులకు వెళితే గంటల తరబడి పడిగాపులు దృశ్యాలు పలు ప్రాంతాల్లో కన్పించాయి. లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు ఆధార్ అనుసంధానం కాకపోవడం, తాజాగా ఈకేవైసి చేయకపోవడం, జీరో బ్యాలెన్సు ఉండటంతో కొంత మొత్తం ఫెనాల్టి రూపంలో కట్ చేసుకోవడం, చాలా కాలంగా వారి బ్యాంకు ఖాతాలలో లావాదేవీలు జరగకపోవడం వంటి ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

సచివాలయాల ద్వారా ఇంటి వద్ద పింఛన్లు ఇచ్చే అవకాశం ఉన్నా ప్రభుత్వం లబ్ధిదారులను ఇబ్బంది పెడ్తుందని టిడిపి, జనసేన నాయకులు ప్రచారం చేస్తుండగా వాలంటీర్లపై టిడిపి, జనసేన తప్పుడు ఫిర్యాదులు చేయడం వల్ల వీరిని పింఛన్ల పంపిణీ నుంచి మినహాయించడంతో ఇబ్బందులు వచ్చాయని వైసిపి వారు ప్రచారం చేస్తున్నారు. మొత్తం టిడిపి, వైసిపి రాజకీయ చదరంగంలో

▶ 2లో

ఇండియా వేదికదే విజయం

- బిజెపి ఓటమి ఖాయం : సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు
- ప్రజాప్రయోజనాలను తాకట్టు పెట్టిన పార్టీలను ఎన్నికల్లో తిప్పికొట్టాలని పిలుపు
- సిపిఎం మంగళగిరి అభ్యర్థి జొన్నా శివశంకరావు రోడ్ షో

ప్రజాశక్తి-తాడేపల్లి

ఈ ఎన్నికల్లో ఇండియా వేదికదే విజయమని, బిజెపి ఓటమి ఖాయమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. ఇండియా వేదిక బలపరిచిన మంగళగిరి అసెంబ్లీ నియోకవర్గ సిపిఎం అభ్యర్థి జొన్నా శివశంకరరావు, గుంటూరు పార్లమెంట్ సిపిఐ అభ్యర్థి జంగాల అజయ్‌కుమార్ విజయాన్ని కాంక్షిస్తూ గురువారం ఉండవల్లి సెంటర్ నుంచి కెఎల్ రావుకాలనీ, సీతానగరం, ప్రభుత్వాసుపత్రి ప్రాంతాల్లో రోడ్ షో నిర్వహించారు. ఉండవల్లి సెంటర్‌లో సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు అధ్యక్షతన జరిగిన సభలో శ్రీనివాసరావు మాట్లాడారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్టు బిజెపి తెస్తే దానికి రాష్ట్రంలోని టిడిపి, వైసిపి, జనసేన మద్దతు ఇస్తున్నాయని విమర్శించారు. రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవాన్ని ఢిల్లీ పాలకుల వద్ద తాకట్టు పెడుతున్న ఆ మూడు పార్టీలనూ తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. వైసిపి, టిడిపి, జనసేనకు ఓటేస్తే బిజెపికి వేసినట్టేనన్నారు. బిజెపితో అంటకాగిన ఆ పార్టీలు రాష్ట్రానికి ఏం సాధించాయని నిలదీశారు. తాము అధికారంలోకి వస్తే 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని లోకేష్ చెబుతున్నారని, గత టిడిపి పాలనలో రెండు లక్షల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని అన్నారు. రాజధాని లేని రాష్ట్రాన్ని చేసిన పాపం వైసిపి, టిడిపిలదేనని విమర్శించారు. చంద్రబాబు అమరావతి పేరుతో గ్రాఫిక్స్ చూపించి మోసం చేశారన్నారు. ల్యాండ్ పూలింగ్ పేరుతో 33,500 ఎకరాలు రైతుల నుంచి తీసుకుని వారికి కూడా చుక్కలు చూపించారన్నారు. జగన్ మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడారని, విశాఖలో రూ.500 కోట్లతో భవనం కట్టుకున్నారని, అంతేగాని ప్రజలకు చేసింది శూన్యమని విమర్శించారు. ముస్లిం రిజర్వేషన్ ఎత్తివేస్తామని ప్రకటించిన బిజెపికి వైసిపి, జనసేన, టిడిపి ఎందుకు మద్దతు ఇస్తున్నాయో చెప్పాలన్నారు. గత పదేళ్లుగా రాష్ట్రాన్ని 20 ఏళ్లు వెనక్కి నెట్టిన పాపం టిడిపి, వైసిపిదేనని విమర్శించారు. ఈ

▶ 2లో

ప్రదర్శనలో శ్రేణులు

రహదారి పక్కన అల్పాహారం

నేడు క్రోసూరుకు సిఎం జగన్

ప్రజాశక్తి - క్రోసూరు : పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గంలోని క్రోసూరుకు ఎన్నికల ప్రచారం నిమిత్తం వైసిపి అధినేత, సిఎం జగన్ మోహన్‌రెడ్డి శుక్రవారం రానున్నారు. ఈ నేపథ్యంలో ఏర్పాట్లను ఎమ్మెల్సీ తలశిల రఘురాం, వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి నంబూరు శంకరరావు, నాయకులు నంబూరు కళ్యాణ్ చక్రవర్తి గురువారం పరిశీలించారు. తొలుత జెడ్‌పి పాఠశాలలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు సిఎం చేరుకుంటారు. అనంతరం అందుకూరు సెంటర్లో నిర్వహించే బహిరంగ సభలో మాట్లాడతారు. ఈ మేరకు ఏర్పాట్లను నాయకులు, ప్రజాప్రతినిధులు పరిశీలించారు. సభకు వచ్చే వారికి ఏర్పాట్లు, పార్కింగ్‌కు సంబంధించి పలు సూచనలు చేశారు.

రెంటచింతలలో 47 డిగ్రీలు ఉష్ణోగ్రత

ప్రజాశక్తి - రెంటచింతల

మండల కేంద్రమైన రెంటచింతలలో సూర్యుడు నిప్పులు కక్కుతున్నాడు. రోహిణి కార్తెకు ముందే రోళ్లు పగిలేలా ఎండలు కాస్తున్నాయి. గురువారం అత్యధిక పగటి ఉష్ణోగ్రత 47 డిగ్రీలుగా నమోదైనది. మే మొదటి వారంలోనే ఎండలు ఈ విధంగా ఉంటే ముందు రోజుల్లో ఎండలు ఏ స్థాయిలో ఉంటాయోనని ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు.

కార్మికుల పనివేళలు మార్పు చేయాలి

8లో

స్ట్రాంగ్ రూమ్ వద్ద భద్రతను పరిశీలిస్తున్న డిఐజి అజిత్ సింగ్, వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ

ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన డిఐజి అజిత్ సింగ్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సార్వత్రిక ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను ఎన్నికల పోలీస్ అబ్జర్వర్ డిఐజి అజిత్‌సింగ్ గురువారం పరిశీలించారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎలక్షన్ కంట్రోల్ రూమ్‌ను సందర్శించారు. ఎన్నికలను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించాలన్నారు. ఏ మూలన ఏ సంఘటన జరిగినా వెంటనే ఎస్పీ దృష్టికి తెచ్చి, త్వరితగతిన పరిష్కరించడానికి వీలుగా ఎలక్షన్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎక్కడైనా శాంతి భద్రతల సమస్యలు తలెత్తినప్పుడు ఓటర్లు, ప్రజలు ఎలక్షన్ కంట్రోల్ రూమ్‌కు ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఆ ఫిర్యాదులపై పోలీసులు వెంటనే చర్య తీసుకుంటారన్నారు. నరసరావుపేట మండలం జెఎన్‌యుటి కాలేజీలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్‌లను పరిశీలించి, అక్కడ పోలీసులు చేపట్టిన సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఇవిఎంల తరలింపు, ఎన్నికల నిర్వహణ, ఓట్ల లెక్కింపు ప్రక్రియ ముగిసేవరకు అధికారుల నుండి క్షేత్రస్థాయి సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

పిడుగురాళ్లలో అక్రమ మద్యం స్వాధీనం

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

ఎన్నికల ప్రచార నిమిత్తం అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని పల్నాడు జిల్లా నోడల్ అధికారి కల్పశ్రీ పట్టుకున్నారు. గురువారం పిడుగురాళ్ల పట్టణ శివారు ప్రాంతంలోని పల్నాడు బార్ అండ్ రెస్టారెంట్ వద్ద స్కార్పియో వాహనంలో అక్రమంగా తరలిస్తున్న 22 కేసుల మద్యాన్ని విశ్వసనీయ సమాచారం మేరకు పట్టుకుందామని కల్పశ్రీ తెలియజేశారు.మద్యం విలువ 3 లక్షల రూపాయలు ఉంటుందని అన్నారు. ఈ దాడులకు సంబంధించి దాచేపల్లి మండలం కేసనపల్లి గ్రామానికి చెందిన గణేష్ అనే వ్యక్తిని మరియు పిడుగురాళ్ల మండలం వీరాపురం గ్రామానికి చెందిన విజయ రామారావు ఇరువురిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశామని వాహనాన్ని మధ్యాహ్నం స్థానిక సబ్ స్టేషన్కు అప్పజెప్పినట్లు ఆమె తెలియజేశారు. ఎన్నికల సందర్భంగా పల్నాడు జిల్లాలోని ప్రతి బార్ అండ్ రెస్టారెంట్ వద్ద అధికారులను ఏర్పాటు చేశామని అక్రమంగా మద్యం తరలించిన ఓటర్లను ప్రభావితం చేస్తూ మద్యం పంపిణీ చేసిన వారిపై చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని తెలియజేశారు.

స్పెషల్ స్క్వాడ్ తనిఖీలలో మద్యం స్వాధీనం

ప్రజాశక్తి-తెనాలి

వాహనాల తనిఖీలలో అనధికారికంగా తరలిస్తున్న మద్యం పట్టుబడింది. జిల్లా ఫ్లయింగ్ స్క్వాడ్ ఇంచార్జ్ పావర్ స్వప్నిల్ జగన్నాథ్ ఆధ్వర్యంలో వైకుంఠపురం వంతెన వద్ద వాహనాలను తనిఖీ చేశారు. హీరో హెూండా గ్లామర్ వాహనంతో వస్తున్న వ్యక్తి తనిఖీ బందాన్ని చూసి బండి వెనక్కు తిప్పుకొని వెళుతుండగా గమనించిన స్క్వాడ్ బందం వెంటబడి పట్టుకున్నారు. బండి ముందు పెట్రోల్ ట్యాంక్ పై గోతంలో 40 సీసాల మద్యం ఉన్నట్లు గుర్తించి, మద్యంతో పాటు వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. తెనాలి ఎస్ఇబి బందానికి వాటిని అప్పగించారు. అతనిపై కేసు నమోదు చేశారు. తనిఖీలలో డిప్యూటీ తహసిల్దార్ పిఎ కిరణ్ కుమార్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ ఆసిఫ్ బేగ్, ఏ ఎస్ ఐ ఎస్ ఏ రహమాన్, జీఎస్టీ ఆఫీసర్ వై శివ నాగేశ్వరరావు, ఈసీలు డి దేవ బిక్షం, ఎస్కే కరిముల్లా, ఇన్కమ్ టాక్స్ ఆఫీసర్ నాగప్రసాద్, ఆర్టీసీ అధికారి ఏ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

పింఛను సొమ్ముకోసం సొమ్మసిల్లేలా..

ప్రజాశక్తి - చిలకలూరిపేట

సామాజిక పింఛను సొమ్ము పొందడం కోసం లబ్ధిదార్లు నానా అవస్థలు పడుతున్నారు. వృద్ధులు, వికలాంగుల పరిస్థితి మరీ దారుణంగా తయారైంది. చిలకలూరిపేట పట్టణంలో 11,291 మంది లబ్ధిదార్లుండగా 8620 మందికి బ్యాంకు ఖాతాల్లో జమ చేశామని, 2671 మందికి ఇంటికెళ్లి ఇచ్చామని అధికారులు చెబుతున్నారు. బ్యాంకులో జమవ్వని, రిటర్న్ అయిన వాటి వివరాలు తెలీదన్నారు. గురువారం బ్యాంకుల వద్ద వృద్ధులు తీవ్ర ఎండలో పడిగుపులు కాశారు. బ్యాంకులో నిల్చునే వీలులేక సమీపంలోని దుకాణాలు, షెడ్డులు, చెట్ల కింద నీడను చూసుకుని కూలబడి పోయారు. కొంతమంది అయితే ఎక్కడికి వెళ్లాలో తెలియ గందరగోళ పడ్డారు.

లబ్ధిదార్లు బ్యాంకులో నగదు తీసుకోవాలంటే ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల్లోపు తీసుకోవాల్సి ఉంటుంది. ఎండ తీవ్రత అధికంగా ఉండే సమయం ఇదే. ఈ క్రమంలో చదువులేని వృద్ధులు బ్యాంకుల వద్దకెళ్లి పింఛను జమైందో లేదో కనుక్కోవడం, జమైతే దాన్ని తీసుకోవడానికి క్యూలో నిల్చోవడం తలకు మించిన భారమైంది. తీరా గంటల తరబడి నిరీక్షించాక బ్యాంకు ఖాతాకు ఆధార్ అనుసంధానం కాలేదని, ఖాతాలు నిర్వహణలో లేవని సిబ్బంది చెబుతుండడంతో వారంతా నిశ్చేష్టులవుతున్నారు.

68 ఏళ్ల వయస్సులో మోకాళ్ల నొప్పులతో

ఏడాది క్రితం తాను కెరా బ్యాంకులో ఖాతాను ప్రారంభించానని, అయితే అది నిర్వహణలో లేనట్లుగా బ్యాంకు అధికారులు చెబుతున్నారని దాసరి కాలనీకి చెందిన 68 ఏళ్ల శేషమ్మ వాపోయారు. మోకాళ్ల నొప్పులతో బాధపడుతున్న తాను మూడు నాలుగు కిలోమీటర్ల దూరం నుండి డబ్బుల కోసం వచ్చానని చెప్పారు.

ఈ పరిస్థితిపై సిఐటియు మండల కార్యదర్శి పి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బ్యాంకుల వద్ద కుర్చీలు, తాగునీరు సదుపాయాలు కల్పించకపోవడంతో లబ్ధిదార్లు తదీవ్ర ఇబ్బందులు పడ్డారని, వృద్ధుల పరిస్థితి మరీ దారుణమని అన్నారు. ఖాతాల్లో కనీస నిల్వ లేదనే పేరుతో పింఛను మొత్తంలో డబ్బులను మినహాయించడం సరికాదన్నారు. కొన్ని బ్యాంకుల్లో సర్వర్లు సరిగా పని చేయలేదని, మరి కొన్ని చోట్ల ఉద్యోగులు సహకరించ లేదని విమర్శించారు.

బ్యాంకుల ముందు వృద్ధుల పడిగాపులు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

బ్యాంకు ఖాతాల్లో జమైన పింఛను డబ్బులు తీసుకోవడం కోసం వృద్ధులు బ్యాంకుల ముందు పడిగాపులు పడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని లబ్ధిదార్లకు సత్తెనపల్లిలోని వివిధ బ్యాంకుల్లో ఖాతాలున్నాయి. వారంతా డబ్బుల కోసం సత్తెనపల్లి రావాల్సి ఉండడం మరోవైపు ఎండ తీవ్రత, వడగాల్పులతో అవస్థలు పడుతున్నారు.

బ్యాంకుల వద్ద పెన్షన్‌దారుల ఇబ్బంది

ప్రజాశక్తి - మంగళగిరి

పట్టణంలోని అన్ని బ్యాంకులు వద్ద పింఛనుదార్లు క్యూ కట్టారు. వివిధ ప్రాంతాల నుండి ఆటోలో ద్వారా వృద్ధులు బ్యాంకులకు చేరారు. ఎండ తీవ్రంగా ఉండడంతో ఇబ్బందులు పడుతున్నారు. వీరి సౌకర్యార్థం బ్యాంకుల వద్ద టెంట్లు ఏర్పాటు చేశారు.

పండుటాకుల పడిగాపులు!

(మొదటి పేజీ తరువాయి)

వృద్ధులు వికలాంగులు పింఛన్లు పొందటానికి పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తమకు ఏ బ్యాంకులో సొమ్ము జమ అయిందో తెలియక పలువురు లబ్ధిదారులు సచివాలయాలకు వెళ్తున్నారు. అక్కడ సిబ్బంది పరిశీలించి మీ సొమ్ము బ్యాంకులకు వెళ్లింది.. మీకు ఎక్కడ ఖాతా ఉంటే అక్కడికి వెళ్లి తెలుసుకోండి.. అని జవాబు ఇస్తున్నారు. దీంతో ఒక సారిసచివాలయం, మరో సారి బ్యాంకులకు లబ్ధిదారులు వెళ్తున్నారు. బ్యాంకుల్లో పలు సాంకేతిక సమస్యలు లబ్ధిదారులను ఇబ్బంది పెడుతున్నాయి. బ్యాంకులు ఖాతాలు లేని వారు, ఒకరికే రెండుమూడు ఖాతాలు ఉన్నవారు, ఖాతాలు మురిగిపోయిన వారు తమ పింఛన్ల కోసం ఇటు సచివాలయం, అటు బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణం చేస్తున్నారు.

ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఫించన్ల పంపిణీకి ముందస్తు కసరత్తు లేకుండా గతనెల 28న బ్యాంకుల ద్వారా పంపిణీ చేయాలని నిర్ణయం తీసుకోవడంపైనా విమర్శలువచ్చాయి. ఏప్రిల్, మే నెల పింఛన్ల పంపిణీకి మధ్య నెలరోజుల సమయం ఉంది. లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు సంబంధించి ఏ బ్యాంకు ఖాతాకు ఆధార్ అనుసంధానం జరిగింది.? ఏ బ్యాంకు ఖాతా పనిచేస్తుంది? ఏ ఖాతాలో జమచేయాలి. మురిగిపోయిన ఖాతాలు ఎన్ని వంటి వివరాలు సేకరించకుండా 28న బ్యాంకుల ద్వారా పంపిణికీ నిర్ణయం తీసుకోవడంపై విమర్శలు వచ్చాయి. పిడుగురాళ్లలో పలువురు లబ్ధిదారులు తమ సొమ్ము ఏ బ్యాంకు ఖాతాల్లో జమ అయిందో చెప్పాలని వృద్ధులు సచివాలయం చుట్టూ తిరిగారు. ముపాళ్ల సచివాలయం పరిధిలో ఇంటింటికి పంపిణీ ఎందుకు నిలిపివేశారని సిబ్బందిని పలువురు ప్రశ్నించగా ఇందుకు టిడిపియే కారణమని అక్కడే ఉన్న వైసిపి నాయకులు సమాధానం ఇచ్చారు. గతనెల సచివాలయం వద్ద ఇచ్చారు కదా ఈ సారి ఎందుకు ఇవ్వరని ప్రశ్నించగా మీ ఖాతా వున్న బ్యాంకుకు వెళ్లాలని సిబ్బంది సూచించారు. ఎండలో వృద్ధులు, వికలాంగులు కొంతమంది సత్తెనపల్లిలో ఆయా బ్యాంకుల వద్దకు చేరుకోగా, మరికొందరు బ్యాంకు సేవా కేంద్రాలా వద్ద బారులు తీరారు. వందలాది మంది బ్యాంకుల ముందు పడిగాల్పులు పడ్డారు. తమ బ్యాంకు ఖాతాల వివరాలు ముందుగా తీసుకోకుండా తమ సొమ్ము ఎలా జమచేస్తారని పలువురు ప్రశ్నించారు. మరోవైపు బ్యాంకు ఖాతాల్లో పడిన పింఛన్ నగదు తీసుకునేందుకు వద్ధులు అష్టకష్టాలు పడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పింఛను దారులకు పట్టణ ప్రాంతాలు, మండల కేంద్రాల్లోని బ్యాంకు ల్లో ఖాతాలు ఉన్నాయి. పింఛన్ డబ్బులు తీసుకునేందుకు చాలా దూరం వెళ్లాల్సి రావడంతో వద్దులు అగచాట్లు పడుతున్నారు. అయితే వికలాంగులు, నడవలేని స్థితిలో ఉన్నవారు, మంచనా పడిన వారికి మాత్రం నేరుగా ఇళ్లకు వెళ్లి సచివాలయం సిబ్బంది పింఛన్లు ఇస్తున్నారని ఈ ప్రక్రియ 4వ తేదీ రాత్రి లోగా పూర్తవుతుందని అధికారులు తెలిపారు. 90 శాతం మందికి బ్యాంకు ఖాతాల్లో పింఛనుసొమ్ము జమ చేశామని, ఖాతాలు సరిగాలేని వారికి నేరుగా ఇంటికి వెళ్లి ఇస్తామని అధికారులు చెప్పారు.

ఈవీఎంల పంపిణీపై అవగాహన

ప్రజాశక్తి-చిలకలూరిపేట

గణపవరంలోని చుండి రంగనాయకులు ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం నాడు ఈవీఎంల కమీషనింగ్ నిర్వహించారు. రిట ర్నింగ్ అధికారి నారదముని ఆధ్వ ర్యంలో సిబ్బంది ఏఏ పోలింగ్ బూత్‌లకు ఏఏ ఈవీఎం లు పంపిణీ చేయాలనే విషయమై అవగాహన కల్పించారు. అసెంబ్లీ పరి ధిలో 241 పోలింగ్ కేంద్రాలుండ గా 289 బ్యాలెట్ యూని ట్లు, 289 కంట్రోల్ యూనిట్లు, 341 వీవీ పాట్లు, పార్ల మెంటు పరిధి లో 578 బ్యాలెట్ యూనిట్లు, 289 సీయూలు, 341వీవి పాట్లు ఏర్పాటు చేయ నున్నారు. అ సెంబ్లీ బరిలో అ భ్యర్థులు 25 మంది ఉండగా, నోటా తో కలిపి 26 మంది తో కూడిన ఆప్షన్లు ఉంటాయిన చెప్పారు. పార్లమెంట్ పరిధిలో నోటాతో కలిపి 16 ఆప్షన్లు ఉన్నాయన్నారు

కూటమి అభ్యర్థుల ప్రచారం

ప్రజాశక్తి-బెల్లంకొండ

బెల్లంకొండ మండలం చంద్రాజుపాలెంలో టిడిపి-జనసేన-బిజెపి కూటమి అభ్యర్థి భాష్యం ప్రవీణ్, ఎంపి అభ్యర్థి శ్రీకృష్ణదేవరాయలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అంతకుముందు మండలంలోని పలు గ్రామాల్లో ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. తాగు నీటి సమస్య, గ్రామాల్లో సిసి రోడ్లు, డ్రైనేజీ సమస్యల గురించి శ్రీకృష్ణదేవరాయలుకు ప్రజలు చెప్పారు. తాము అధికారంలోకి రాగానే పరిష్కరిస్తామని ఆయన చెప్పారు.

ఇండియా వేదికదే విజయం

(మొదటి పేజీ తరువాయి)

అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడే ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు వి.సూర్యారావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నేతాజీ, సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం.రవి, నాయకులు వి.వెంకటేశ్వరరావు, రూరల్, పట్టణ కార్యదర్శులు డి.వెంకటరెడ్డి, బి.వెంకటేశ్వర్లు, నాయకులు కె.శివరామకృష్ణయ్య, డి.శ్రీనివాసకుమారి, కె.కరుణాకరరావు, వి.దుర్గారావు, డివి భాస్కరరెడ్డి, ఎం.శ్రీనివాసరెడ్డి, వి.సామ్యేలు, కె.మేరి, సిపిఐ నాయకులు ఎం.డాంగే, టి.వెంకటయ్య, సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

హోరెత్తిన ప్రచారం

సిపిఎం తాడేపల్లి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఉండవల్లి సెంటర్ సచి వాలయం నుంచి ప్రారంభమైన రోడ్‌షో ఆద్యంతం ప్రజల మద్దతుతో ముందుకు సాగింది. తీన్‌మార్ డప్పులతో మోత మోగించారు. కెఎల్‌రావు కాలనీ, హోసన్న మందిరం, ప్రకాశం బ్యారేజీ మీదుగా సీతానగరంలో పర్యటన సాగింది. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనంలో అభ్యర్థి జొన్నా శివశంకరరావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, కాంగ్రెస్ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు డి.సామ్యేలు ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. అభ్యర్థి వద్దకు అనేక మంది వచ్చి మద్దతు తెలిపారు. హారతులు పట్టారు. ఆంజనేయస్వామి గుడి వద్ద వాహనాలు వెళ్లలేని పరిస్థితిలో అభ్యర్థితో పాటు శ్రీనివాసరావు కూడా వ్యాన్ దిగి ప్రజల వద్దకు వెళ్లగా వారికి పూలవానతో స్వాగతం పలికారు.

మహారాజ శ్రీ నరసరావుపేట అడిషినల్ సివిల్ "సీనియర్ డివిజన్" జడ్జి వారి కోర్టులో
O.S 04/2020.

Between:
జవ్వాజి రామారావు.. ....వాది.
V/S
యర్రమనేని అచ్చయ్య (లేటు) & Others. .... ప్రతివాదులు

To,
1) Defendant No.3) యర్రమనేని సురేష్ (age 38) S/o అచ్చయ్య (లేటు) నివాసము D.No.4-115, పండరీపురం, చిలకలూరిపేట టౌన్ & మండలం.
2) Defendant No.4) బెల్లంకొండ అలియాస్ యర్రమనేని సుజిని (age 35) D/o. అచ్చయ్య (లేటు) నివాసము D.No. 5-307/2, పార్క్ ప్రక్కన, ఆర్.టి.సి కాలనీ, చిలకలూరిపేట టౌన్ & మండలం.

పై నెంబర్ దావాలో ప్రతివాదులపై ప్రామిసరీ నోటు దావా దాఖలు చేయగా సదరు దావాలో 3 మరియు 4 ప్రతివాదులకు దావా నోటీసులు పంపగా మీకు ముట్టనందున మీకు ఈ పేపర్ నోటీసు నిమిత్తమై శ్రీ కోర్టు వారు ది.14-05-2024 వ తేదీకి వాయిదా వేసి ఉన్నారు. సదరు వాయిదా తేదీన ఉదయం 10.30 ని.లకు మీరు పై కోర్టు వారి ఎదుట స్వయంగా కానీ లేదా న్యాయవాది ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియ జేయడమైనది.

వాయిదా తేదీ. 14-05-2024.

ఇట్లు.
శ్రీరామినేని ప్రసాద్,
వాది తరపు న్యాయవాది,
నరసరావుపేట, పల్నాడు జిల్లా.

ప్రకటన
మహారాజశ్రీ చిలకలూరిపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి గారి కోర్టు
ఓ.యస్. నెం. 143/2022

బిట్వీన్ :
ఊట్ల రామారావు .... వాది
మరియు
గణేశుని హరిబాబు తండ్రి : వెంకటేశ్వర్లు, వయస్సు 46 సం॥లు, వ్యవసాయం, నివాసం : విశ్వబ్రాహ్మణ కాలనీ, పెదనందిపాడు రోడ్డు, చిలకలూరిపేట, పల్నాడుజిల్లా.

పై నెంబరు గల దావాలో మీరు ప్రతివాది అయివున్నావు. శ్రీ కోర్టువారి నుంచి ఎన్ని పర్యాయములు సమన్లు పంపినను ఉద్దేశ్యపూర్వకంగా మీరు తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం ఈ పత్రికా ప్రకటన ద్వారా పై కేసు తేది : 16-5-2024వ తేదీన వాయిదా వున్నదని తెలియజేయడమైనది. కావున వాయిదారోజున ఉదయం 10-30 గం.లకు శ్రీ కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై మీకు గల అక్షేపణలు తెలియజేయ వలసినది. లేనిచో మీ పరోక్షమున వాయిదా తీర్మానించబడునని తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం)
వాయిదా : 16-5-2024

డి.వి.నాగరాజు,
వాది తరపు న్యాయవాది,
చిలకలూరిపేట.

మహారాజశ్రీ దరిశి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
OS No:128/16

మైలోజి వీరబ్రహ్మాచారి వగైరా ... వాదులు
V/s
మైలోజి బాలవీరాచారి వగైరా .... ప్రతివాదులు

To
D14) కొమ్మూరి మల్లేశ్వరి, భర్త నాగేశ్వరరావు R/o ప్రకాష్ నగర్ ,సబ్ రిజిస్టార్ ఆఫీస్ రోడ్డు నరసరావుపేట టౌన్, పల్నాడు జిల్లా.

పై నెంబరు దావాలో మీకు కోర్టు ద్వారా నోటీసులను పలుమార్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీ నోటీస్ నిమిత్తం ఆర్డర్ వేసి ఉన్నారు. కావున మీ హాజరు నిమిత్తం తేదీ: 10-05-2024 న వాయిదా ఉన్నది.ఆరోజు మీరు స్వయంగా గాని, లాయర్ ద్వారా గాని హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్నచో తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమున పిటిషనను తీర్మానించబడునని తెలియజేయడమైనది.

వాయిదా తేది : 10.05.2024

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో //

ఇట్లు
వి.రంగా, బి.ఏ.బి.యల్,
దరిశి, ప్రకాశం జిల్లా.
సెల్ : 9849567355

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

ప్రజాశక్తి-నకరికల్లు

క్రేన్ వాహనం, ద్విచక్ర వాహనదారుడిని ఢీకొట్టడంతో ఒక వ్యక్తి మతి చెందిన సంఘటన గురువారం చోటు చేసు కుంది. ఎస్సై పి. రాంబాబు తెలిపిన వివరాల ప్రకారం నరస రావుపేట మండలం కేసనపల్లికి చెందిన ఎంపరాల. ఏడుకొండలు (43),అతని స్నేహితుడు గుంటక సాంబి రెడ్డి, నకరికల్లు మండలంలోని గుండ్లపల్లిలో పని చూసుకొని ఇంటికి వెళు తుండగా మాచవరం రోడ్డు దగ్గర తేనె కోసంఆగారు. వెనుక నుండి క్రేన్ వాహనం ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టడంతో ఏడుకొండలు అక్కడికక్కడే మృతి చెందాడు. సాంబిరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు తెలిపారు. మృతునికి భార్య, కూతురు,కొడుకు ఉన్నారు.

తెలంగాణ మద్యం స్వాధీనం: ఒకరి అరెస్టు

ప్రజాశక్తి-బెల్లంకొండ : తెలంగాణ మద్యాన్ని అక్రమంగా తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి, రిమాం డ్‌కు పంపించినట్లు బెల్లంకొండ ఎస్ఐ రాజేష్ తెలిపారు. బుధవారం రాత్రి సమ యంలో పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు మన్నేసుల్తాన్ పాలెం వద్ద పెదకూరపాడు మండలం కాశిపాడుకి చెందిన కొత్తంశెట్టి వెంకట గోపికృష్ణను, ప్యాసి ంజర్ ఆటోను అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. ఆటోను సీజ్ చేశామని, 1352 మద్యం బాటిల్స్‌ను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ దాడుల్లో ఎస్సై తన సిబ్బంది పాల్గొన్నారు.

టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా కత్తెర సురేష్ కుమార్

ప్రజాశక్తి-తాడికొండ

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా తనను నియమిస్తూ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కింజవరపు అచ్చెంనాయుడు గురువారం ఉత్తర్వులు జారీ చేసినట్లు డాక్టర్ కత్తెర సురేష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా సురేష్‌కుమార్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ తోనే సంక్షేమం అభివృద్ధి సాధ్యమవుతుందని, వైసిపిలో దళితులు అంటే చిన్న చూపు ఉందని వారికి గౌరవం లేదని విమర్శించారు. జడ్పీ చైర్‌పర్సన్‌త కత్తెర హెనీ క్రిస్టినా మాట్లాడుతూ టిడిపి అభ్యర్థుల విజయానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని చెప్పారు.

'ఉద్యోగావకాశాలు కావాలంటే చంద్రబాబు సిఎం కావాలి'

ప్రజాశక్తి - విజయపురిసౌత్

నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు రావాలంటే చంద్రబాబు నాయుడు మళ్లీ సిఎం కావాలని మాచర్ల టిడిపి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. గురువారం మాచర్ల మండలం తాళ్లపల్లి చెందిన వైసిపికి చెందిన పలు కుటుంబాలు టిడిపిలో చేరాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

జిల్లా వైసిపి అధ్య క్షులుగా శేషగిరిరావు

ప్రజాశక్తి - తుళ్లూరు

గుంటూరు జిల్లా వైసిపి అధ్య క్షులుగా నియమితులైన రాష్ట్ర గ్రంథా లయ పరిషత్ చైర్మన్ మందపాటి శేష గిరిరావును పలువురు అభినందిం చారు. మండల వైసిపి నాయకులు బుర్రా శివారెడ్డి, శంగారపాటి సందీప్, దానం వినోద్ గురువారం గుం టూరులో శేషగిరిరావును కలిసి పుష్ప గుచ్ఛంతో శుభాకాంక్షలు తెలిపారు.

వృద్ధులకు మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి - దుగ్గిరాల

మండల కేంద్రం దుగ్గిరాలలోని వివిధ బ్యాంకుల వద్ద గురువారం గ్రామానికి చెందిన స్వచ్ఛంద సేవా సంస్థ దోస్త్ వారి ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేప ట్టారు. పెన్షన్ల కోసం వృద్ధులు, వికలాంగులు ఉదయం నుండి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యూని యన్ బ్యాంక్ చైతన్య గ్రామీణ బ్యాంకుల వద్ద బారులు తీరారు.

In The Court of ADDL Senior Civil Judge, Baptla.
I.A.No :39/24/
I.A.No:237/2023.
I.A.No:40/24/
I.A.No:238/2023.
I.A.No:239/2023.
O.S.No:156/2015.

Btween:
Damineni Satyavathi W/o Dilip Kumar,
R/o Flot No:104, Udyoga Nagar,
S. V.N. Colony 4th Line Extension,
Guntur, Guntur Mandal, Guntur Distict.
.....Petioner/Plaintiff.
And
R1,) Nallamothu Siva Rama Prasad (died)
R2,) Nallamothu Ramakrishna,S/o RamaMurthy,R/o Kakumanu,Kakumanu Mandal,Guntur Distict.
R3,) Nallamotu Ramamurthy Pavan, S/o SivaramPrasad,
R/o Door No :3-9-1A Vittal Nagar,Chirala, ChiralaMandal,Prakasam District.
R4,) Nallamothu Nagamani,W/o Sivarama PrasadR/o Door No :3-9-1A Vittal Nagar, Chirala,ChiralaMandal,Prakasam District
.......Respondent/Defendent.

పై నెంబరు దావాలో వాది దావా దాఖలు చేయగా శ్రీ కోర్టు వారు I.A.No:39/2024/ I.A.No: 237/2023,I.A.No:40/2024/I.A.238/2023, I.A.239/2023/ O.S.No :156/2015 నెంబరు ప్రతివాదిపై రెస్పాండెంట్, ఐఏ నోటీసు శ్రీ కోర్ట్ వారు పంపించమనగా చాలాసార్లు దావా నోటీసులు పంపినాను మీరు అందుబాటులో ఉండి దావా నోటీసు తీసుకొనక రిటన్ పంపించు చున్నందున శ్రీ కోర్టు వారు ఈ పేపర్ ప్రకటన ద్వారా మీకు నోటీసు జారీ చేయు చున్నది. కావున ఈ నెంబర్లో ప్రతివాది : 7-5-2024 న పై కోర్టు వారి ఎదుట హాజరై మీ అభ్యంతరములు తెలియపరచుకొనవలెను. లేనియెడల మిమ్మల్ని exparty గా చేసి మీపరోక్షమున తీర్మానించ బడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

వాయిదా తేది : 7-5-2024.

ఇట్లు
నల్లమోతు సుబ్బారావు,
అడ్వకేట్, బాపట్ల,
సెల్: 9866331763.

Format C-1
(For candidate to publish in Newspapers, TV)

Declaration about Criminal cases :
(As per the judgment dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate	: Galla Madhavi W/o. Galla Rama Chandra Rao, 25-11-6, Block A104, Palm Springs, GT Road, ITC Opposite, R.Agraharam, Guntur-522004.
Name of Political Party	: Telugu Desam Party (Independent candidates should write "Independent" here)
Name of Election	: General Elections – 2024
Name of constituency	: 94-GUNTUR WEST

I **Galla Madhavi** (Name of Candidate) a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents :

(A) Pending criminal cases :

S.No.	Name of the Court	Case No. and dated	Status of case(s)	Section(s) Acts concerned and brief description of offences
1	5th Additional Civil Judge Court, Guntur	102, 2024, Arundelpet Police station, Guntur	Under Investigation	143, 341, 290, 188, 171-H, 171-E r/w 149 IPC Unlawful assembly, Disobedience to order duly promulgated by public servant, public nuisance & wrongful restraining
2	Special Judicial First Class magistrate for excise, Guntur	120/2024, Pattabhipuram Police Station, Guntur	Under Investigation	143, 341, 290, 188, 171-H, 171-E r/w 149 IPC Unlawful assembly, Disobedience to order duly promulgated by public servant, public nuisance & wrongful restraining
Nil	Nil	Nil	Nil	Nil

(B) Details about cases of conviction for criminal offences :

S.No.	Name of court & date(s) of order (s)	Description of offence(s) & punishment imposed	Maximum punishment imposed
1	Not applicable	Not applicable	Not applicable
2	Not applicable	Not applicable	Not applicable
3	Not applicable	Not applicable	Not applicable

Sd/- Galla Madhavi, 94- GUNTUR WEST

ప్రజాశక్తి
www.prajasakti.com
గుంటూరు జిల్లా
పల్నాడు జిల్లా

మతోన్మాద బిజెపిని ఓడించండి : కాంగ్రెస్ అభ్యర్థి చుక్కా చంద్రపాల్

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న మతోన్మాద బీజేపీ ని ఓడించాలని ఇండియా వేదిక అభ్యర్థి చుక్కా చంద్రపాల్ అన్నారు. సత్తెనపల్లి పట్టణంలోని 22,26, వార్డుల్లో చుక్కా చంద్రపాల్ గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఢిల్లీ శివారులో రైతుల ఆందోళన పట్టించుకోకుండా ఎంతోమంది రైతుల మృతికి ప్రధాని నరేంద్ర మోడీ కారణం మనీ దుయ్యబట్టారు. ముస్లిం ఓటు మాకు అక్కర్లేదని, క్రైస్తవుల చర్చిలు తగలబెడుతూ మతోన్మాదిగా వ్యవహరిస్తున్నారన్నారు. బిజెపితో పొత్తు పెట్టుకున్న టిడిపి, జనసేన కూటమి అభ్యర్థులను ఓడించాలని పిలుపునిచ్చారు. దేశ సమగ్రత, సార్వభౌమాధికారం కలిగిన కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపి అభ్యర్థిగా అలెగ్జాండర్ సుధాకర్ గెలిపించాలని అభ్యర్థించారు. ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ మ్యానిఫెస్టో గురించి వివరించారు.

సత్తెనపల్లి లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న చుక్కా చంద్రపాల్

కార్యక్రమంలో ముప్పాళ్ళ మండల అధ్యక్షులు కోట ఆనంద్, సేవాదళ్ నాయకులు సిద్ధల మోహన్రావు, రాజుపాలెం మండలం నాయకులు ఆరిఫ్ , గౌతమ్, అబ్రహం, జట్టి శేఖర్, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

బిసిలకు అండగా ఉంటాం : పెమ్మసాని

ప్రజాశక్తి -గుంటూరు జిల్లా ప్రతినిధి

బిసిలకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అండగాఉంటుందని గుంటూరు లోక్‌సభ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. తెనాలిలోని రాధాకష్ణ కళ్యాణ మండపం లో గురువారం జయహో బిసి సదస్సులోఆయన ప్రసంగించారు. టిడిపి ఆవిర్భావం నుంచి బిసిలకు తమ పార్టీ ప్రోత్సహించిందన్నారు. రజకుల జీవనోపాధి కోసం చెరువులు పూడికలు తీసి ఉపాధి అవకాశాలు పెంచడంతోపాటు నేటి సాంకేతిక విధానాన్ని ఉపయోగించి జీవన ఉపాధి ఉపయోగపడేలా మిషనరీ అందించి సహకరించాలి రజకులు కోరారు. ఇందుకు పెమ్మసాని సానుకూలంగా స్పందించారు. చంద్ర బాబు హయాంలో రాజధాని ప్రాంతంలో మూడు అద్భుతమైన యూనివర్సిటీలు తీసుకొచ్చారని ఈ ప్రాంతాన్ని వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యం చేసి నిర్మాణాలను నిర్వీర్యం చేసిందన్నారు. రాష్ట్రంలో గత ఐదేళ్లలో కొత్త యూనివర్సిటీలు, పరిశ్రమలు తేలేకపోయారన్నారు. జనసేన తెనాలి అభ్యర్థి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ

నారా చంద్రబాబునాయుడుతో పాటు అంతకుముందు పనిచేసిన ముఖ్యమంత్రులు అందరూ అభివృద్ధిని కొనసాగించారని, జగన్ మాత్రం గత ప్రభుత్వ అభివృద్ధి పథకాలను నిలిపివేయడం వల్ల రాష్ట్రం అధోగతి పాలైందన్నారు. ఎన్నికల సమయంలో వాగ్దానాలు ఇచ్చే ఇతర నాయకుల్లా కాకుండా నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ఇద్దరు కలిసి సమిష్టిగా పలు నిర్ణయాలు తీసుకున్నారని ఉమ్మడి మేనిఫెస్టో తప్పకుం అమలు అవుతుందన్నారు. కొల్లిపర మండలం చివలూరు, వల్లబాపురం గ్రామాలలో రోడ్ షో లో పాల్గొన్న పెమ్మసాని రోడ్ షో నిర్వహించి ఓటర్లను కలుసకున్నారు. తెనాలిలోని చెంచుపేటలో నివసించి అపార్ట్మెంట్ వాసులతో గురువారం జరిగిన ఆత్మీయ సమావేశంలో పెమ్మసాని చంద్రశేఖర్ నాదెండ్ల మనోహర్ పాల్గొన్నారు. పెమ్మసాని మాట్లాడుతూ సిఎం జగన్ ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనలో ఘోరంగా విఫలమయ్యారని తెలిపారు. వైసిపి అభ్యర్థి కిలారి రోశయ్య తాను పక్కా లోకల్ అంటున్నారని అమరావతి స్థానంలో మూడు రాజధానులు నినాదం తెస్తే ఆయన ఎందుకు ఖండించలేదన్నారు.

బిసిల సదస్సులో అభివాదం చేస్తున్న పెమ్మసాని, నాదెండ్ల

మహిళల పేరున ఇళ్ల నిర్మాణం : మంత్రి రజిని

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

పేదలందరికి ఉచితంగా ఇళ్ల స్థలాలు, ఇళ్ల నిర్మాణాలు ఏక కాలంలో చేపట్టిన ఘనత వైసిపి ప్రభుత్వానికే దక్కిందని మంత్రి విడదల రజిని తెలిపారు. వైసిపి గుంటూరు పశ్చిమ అభ్యర్థిగా ఆమె గురువారం 39వ డివిజన్ మారుతీనగర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికంగా ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం చేపట్టారు. మహిళలు పెద్ద సంఖ్యలో ఆమెకు స్వాగతం పలికారు. మంత్రి విడదల రజిని మాట్లాడుతూ గతంలో ఇళ్ల స్థలాలు ఇస్తే వాటిని అభివృద్ధి చేసే వారు కాదు...ఇళ్లు మంజూరు చేసే వారు కాదు..కానీ సిఎం జగన్ గత నాలుగేళ్ల కాలంలో పేదలందరికీ ఉచితంగా ఇళ్లు నిర్మించి ఇచ్చేందుకు కంకణం కట్టుకున్నారని తెలిపారు. కాలనీలు కాకుండా మౌలిక సదుపాయాలతో ఊళ్లు నిర్మిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 32.5 లక్షల మందికి ఉచితంగా ఇళ్ల స్థలాలు ఇచ్చి, వారందరికీ ఇళ్లు నిర్మించి ఇస్తున్నామని చెప్పారు. ఇప్పటికే 22.5 లక్షల ఇళ్ల నిర్మాణం చేపట్టి, ఇప్పటికే 9.2 లక్షలకుపైగా ఇళ్ల నిర్మాణం పూర్తి చేశామని తెలిపారు. మిగిలిన ఇళ్ల నిర్మాణం కూడా వేగంగా జరుగుతోందని చెప్పారు. మహిళల పేరిట ఇళ్ల పట్టాలు, రిజిస్ట్రేషన్, ఇంటి నిర్మాణానికి పావలా వడ్డీకే రూ.35వేల రుణం, ఉచితంగా ఇసుక, తక్కువ ధరకే నిర్మాణ సామగ్రి అందజేశామని వివరించారు. దేశంలోనే తొలిసారిగా లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలపై సర్వహక్కులూ కల్పిస్తూ కన్వేయన్స్ డీడ్స్, రిజిస్ట్రేషన్ చేసి మరీ ఇచ్చిన ప్రభుత్వం తమదని పేర్కొన్నారు. ఇళ్ల పట్టాల పంపిణీ నిరంతరం కొనసాగే ప్రక్రియ అని చెప్పారు. అర్హులై ఉండి, ఇళ్ల పట్టాల కోసం దరఖాస్తు చేసుకున్నవారికి ఇళ్ల పట్టాలు ఇచ్చే కార్యక్రమాన్ని కొనసాగిస్తూ వచ్చే ఐదేళ్లలో మిగిలిపోయిన మరో పది లక్షల ఇళ్ల నిర్మాణాలు చేపడతామని వివరించారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉంటేనే వాలంటీర్లపై కక్ష సాధిస్తున్న చంద్రబాబు వారికి వేతనాలు పెంచుతామని అబద్దాలు చెబుతున్నారని అన్నారు. టిడిపి వస్తే గ్రామ, వార్డు సచివాలయాలే ఉండవన్నారు. పింఛన్లు తీసుకునేందుకు వృద్దులు, వికలాంగులు తీవ్ర ఇబ్బంది పడతారని తెలిపారు. ఎమ్మెల్యే మద్దాలి గిరిధర్, జిల్లా వైసిపి అధ్యక్షులు మందపాటి శేషగిరిరావు, స్థానిక కార్పొరేటర్ మార్కెట్ బాబు తదితరులు పాల్గొన్నారు.

మారుతీనగర్‌లో ఓట్లు అభ్యర్థిస్తున్న మంత్రి రజిని

పశ్చిమలో గెలుపెవరిది..?

వాణిజ్య, వ్యాపార కేంద్రంగా గుంటూరు వెస్ట్

తొలిసారిగా ప్రధాన పార్టీల నుండి మహిళా అభ్యర్థుల పోటీ

ప్రజాశక్తి-గుంటూరు

ఆసియా ఖండంలోనే అతిపెద్దదిగా పేరుగాంచిన గుంటూరు మిర్చియార్డు. .ప్రముఖ విద్యాసంస్థలు.. వ్యాపారవేత్తలు.. ప్రజాప్రతినిధులు నివాసాలు ఉండే గుంటూరు పశ్చిమ నియోజకవర్గం ఎన్నికల్లో ఎప్పుడూ విలక్షణమైన తీర్పు ఇస్తుంది. జిల్లాలో అన్ని ప్రాంతాల్లో వ్యాపారాలు కలిగిన వ్యాపార వేత్తలు, ధనవంతుల నివాసాలు ఒక వైపు, పేదలు, నిరుపేదలు నివశించే మురికి వాడలు మరోవైపు కలగలిసి ఉన్న నియోజకవర్గం. విశాలమైన రోడ్లతో కొన్ని ప్రాంతాలు అందగా ఉంటే.. కనీస వసతులు లేక కొన్ని ప్రాంతాలు సమస్యలలో కునారిల్లుతున్నాయి. ఇక్కడ ఎప్పుడూ ఏ పార్టీకీ భారీ మెజార్టీలు ఇవ్వరు ఒటర్లు. ఎవరు గెలిచినా స్వల్ప మెజార్టీతోనే గెలుస్తారు.



గుంటూరు నగరం 1952లో జరిగిన పునర్విభజనలో గుంటూరు-1, గుంటూరు-2గా ఏర్పడ్డాయి. 2009లో గుంటూరు-2గా ఉన్న ఈ నియోజకవర్గం గుంటూరు పశ్చిమగా ఆవిర్భవించింది. గ్రామీణ ప్రాంతం నుండి వచ్చిన వలస ఓటర్లు కూడా ఈప్రాంతంలో ఎక్కువ మంది ఉంటారు. మొదటిసారి 1955లో ఈ నియోజకవర్గానికి ఎన్నికలు జరిగాయి. అప్పటి నుండి మొత్తం 14 సార్లు ఎన్నికలు జరిగితే 8సార్లు కాంగ్రెస్, ఐదుసార్లు టిడిపి, ఒకసారి స్వతంత్ర్య అభ్యర్థి గెలుపొందారు. 1955, 1962, 1967 ఎన్నికల్లో కాంగ్రెస్ వరుసగా మూడుసార్లు గెలిచింది. ప్రముఖ వ్యాపార వేత్త చేబ్రోలు హనుమయ్య, చదలవాడ జయరాంబాబు వరుసగా రెండుసార్లు గెలుపొంది, హ్యాట్రిక్ మిస్ అయ్యారు. ఈ నియోజకవర్గం నుండి గెలుపొందిన చేబ్రోలు హనుమయ్య, కన్నా లక్ష్మీనారాయణ, డాక్టర్ శనక్కాయల అరుణ రాష్ట్రమంత్రులుగా పనిచేశారు. న్యాయవాది నిశ్శంకరరావు వెంకట రత్నం 1984-85లో అసెంబ్లీ స్పీకర్‌గా సేవలు అందించారు. ఇదే నియోజకవర్గం నుండి గెలుపొందిన మేడూరి నాగేశ్వరరావు, నిశ్శంకరావు వెంకటరత్నం, మోదుగుల వేణుగోపాల్‌రెడ్డి .పార్లమెంటు సభ్యులుగా కూడా పనిచేశారు. 1985 నుండి ఇక్కడ ఏ పార్టీ కూడా హ్యాట్రిక్ సాధించలేదు. ఇక్కడి నుండి గెలుపొందిన కన్నా లక్ష్మీనారాయణ ప్రస్తుతం సత్తెనపల్లి నుండి టిడిపి అభ్యర్థిగా పోటీలో ఉన్నారు. 2019 ఎన్నికలలో ఉమ్మడి జిల్లాలో 17 నియోజకవర్గాలకుగాను గత ఎన్నికల్లో టిడిపి గెలుపొందిన రెండు స్థానాల్లో గుంటూరు పశ్చిమ నియోజకవర్గం ఒకటి. అయితే టిడిపి నుండి గెలిచిన మద్దాళి గిరిధర్ తర్వాత వైసిపిలో చేరారు. ఈసారి ప్రధాన పార్టీలు వైసిపి, టిడిపి రెండూ తన అభ్యర్థులను మార్పు చేశాయి. గత ఎన్నికల్లో చిలకలూరిపేట నుండి గెలిచి మంత్రిగా పనిచేసిన విడదల రజని, టిడిపి నుండి కొత్త అభ్యర్థి గల్లా మాధవి ఈసారి ఇక్కడ పోటీలో ఉన్నారు. వీరిద్దరి మధ్య పోటీ తీవ్రస్థాయిలో ఉంది. గత ఎన్నికల్లో జనసేనకు వచ్చిన ఓట్లతో పాటు టిడిపి అభ్యర్థి ఓట్లు కూడా కలుపుకొంటే తమకు గెలుపు సునాయసనం అని టిడిపి భావిస్తుంది. అయితే జనసేన, బిజెపికి చెందినపలువురు నాయకులను వైసిపిలోకి చేర్చుకోవడం, జనసేనకు అనుకూలంగా ఉన్న బలమైన సామాజిక వర్గంను తమ వైపునకు తిప్పుకోవడానికి వైసిపి అభ్యర్థి విడదల రజని వేగంగా పావులు కదుపుతోంది. మరో వైపు ఇండియా బ్లాక్ తరుపున కాంగ్రెస్ అభ్యర్థి జాన్‌బాబు పోటీ చేస్తున్నారు.వెనుకబడిన తరగతులకు చెందిన జాన్‌బాబుకు లభించే ఓట్ల ఆధారంగా టిడిపి, వైసిపి అభ్యర్థుల విజయావకాశాలు ఆధారపడి ఉంటాయని రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఈ నియోజకవర్గం ఆవిర్భావం నుండి 1999లో ఒక్కసారి మాత్ర మే మహిళా అభ్యర్థిగా శనక్కాయల అరుణ గెలుపొందారు. ప్రస్తు తం రెండు పార్టీల నుండి ఇరువురూ మహిళా అభ్యర్థులే పోటీలో ఉండటం గమనార్హం.ఇరువురూ నువ్వా నేనా అన్నట్లు ప్రచారంలో దూసుకుపోతున్నారు. గెలుపై ఎవరికి వారు ధీమాగా ఉన్నారు.

సం	విజేత	పార్టీ	ప్రత్యర్థి	పార్టీ	ఆధిక్యం
1955	మేడూరి నాగేశ్వరరావు	కాంగ్రెస్	బి.వీరయ్య	సిపిఐ	3,313
1962	చేబ్రోలు హనుమయ్య	కాంగ్రెస్	డి.వై.రామయ్య	సిపిఐ	331
1967	చేబ్రోలు హనుమయ్య	కాంగ్రెస్	కనపర్తి నాగయ్య	సిపిఐ	14,059
1972	నిశ్శంకరరావు వెంకటరత్నం	స్వతంత్రం	చేబ్రోలు హనుమయ్య	కాంగ్రెస్	2763
1978	గాదె వీరాంజనేయశర్మ	కాంగ్రెస్	నిశ్శంకరరావు వెంకటరత్నం	జనతా	6,865
1983	నిశ్శంకరరావు వెంకటరత్నం	టిడిపి	గాదె వీరాంజనేయశర్మ	కాంగ్రెస్	29,763
1985	చదలవాడ జయరాంబాబు	కాంగ్రెస్	గాదె దుర్గాప్రసన్నాంబ	టిడిపి	1265
1989	చదలవాడ జయరాంబాబు	కాంగ్రెస్	కిలారు కోటేశ్వరరావు	టిడిపి	20,974
1994	చల్లా వెంకటకృష్ణారెడ్డి	టిడిపి	చదలవాడ జయరాంబాబు	కాంగ్రెస్	12,768
1999	డాక్టర్ శనక్కాయల అరుణ	టిడిపి	కె.ఈశ్వర భారతి	కాంగ్రెస్	6314
2004	తాడిశెట్టి వెంకట్రావు	కాంగ్రెస్	డాక్టర్ టి.వి.రావు	టిడిపి	15,304
2009	కన్నా లక్ష్మీనారాయణ	కాంగ్రెస్	చుక్కపల్లి రమేష్	టిడిపి	3,301
2014	మోదుగుల వేణుగోపాల్‌రెడ్డి	టిడిపి	లేళ్ల అప్పిరెడ్డి	వైసిపి	17,913
2019	మద్దాళి గిరిధర్	టిడిపి	చంద్రగిరి ఏసురత్నం	వైసిపి	4,289

జాన్‌బాబు (కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి)

విడదల రజని (వైఎస్ఆర్‌సిపి అభ్యర్థి)

గల్లా మాధవి (తెలుగుదేశం పార్టీ అభ్యర్థి)

మంగళగిరిలో

ప్రజాశక్తి - మంగళగిరి

అసెంబ్లీ ఎన్నికలకు ఇండియా బ్లాక్ వేదిక తరపున పోటీ చేస్తున్న సిపిఎం అభ్యర్థి జొన్న శివశంకరరావును, గుంటూరు పార్లమెంటు కు పోటీ చేస్తున్న సిపిఐ అభ్యర్థి జంగాల అజయ్ కుమార్ లను గెలిపించాలని కోరుతూ గురువారం మంగళగిరి పట్టణంలోని భార్గవ్ పేట, పాత మంగళగిరి 24, 25 వార్డుల్లో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. పేద ప్రజల కోసం నిరంతరం పనిచేసే కమ్యూనిస్టు పార్టీల అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు పి బాలకష్ణ, సిపిఎం పట్టణ కార్యదర్శి వై కమలాకర్, సిపిఎం పట్టణ నాయకులు ఏం చలపతిరావు, కుర్ర ఏడుకొండలు, సిపిఎం నాయకులు షేక్ కాసిం వలి, గోలి దుర్గాప్రసాద్, షేక్ రఫీ, యు సోమేశ్వరరావు, ఎస్ నరసింహారావు, సిపిఐ నాయకులు హరిప్రసాద్, సిపిఎం నాయకులు షేక్ కాశీం, వేణు, కే ఆంజనేయ రెడ్డి, రామకష్ణ, బి స్వామినాథ్, ఆది నికల్సన్, ఎం కిరణ్, ఎన్ వెంకటేశ్వర్లు, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టులను గెలిపించాలని

సిపిఎం శ్రేణుల విస్తృత ప్రచారం

ప్రజాశక్తి తాడేపల్లి రూరల్

స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యల కోసం నిరంతరం పోరాటం చేసే, వామపక్ష అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం కొలనుకొండ గ్రామ నాయకులు కాట్రగడ్డ శ్రీనివాసరావు అన్నారు. గురువారం రాత్రి ఎంటిఎంసీ పరిధిలోని కొలను కొండ గ్రామంలో సిపిఎం నాయకులు విస్తత ప్రచారాన్ని చేపట్టారు. ఇంటింటికి కరపత్రాల పంపిణీ చేస్తూ, మంగళగిరి శాసనసభ సిపిఎం అభ్యర్థి జొన్న శివశంకరరావుకు సుత్తి, కొడవలి, నక్షత్రం గుర్తుపైన, గుంటూరు పార్లమెంటు సిపిఐ అభ్యర్థి జంగాల అజయ్ కుమార్ కు కంకి, కొడవలి గుర్తుపైన ఓట్లు వేసి గెలిపించాలని సిపిఎం నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాట్రగడ్డ శ్రీనివాసరావు మాట్లాడుతూ మతోన్మాద బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా, ఇండియా బ్లాక్ కూటమి ఏర్పడిందని అన్నారు. దేశానికి ప్రమాదంగా మారిన నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఇండియా బ్లాక్ కూటమి పార్టీలైన కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం, ఆమ్ ఆద్మీ పార్టీలు సార్వత్రిక ఎన్నికలలో పోటీ చేస్తున్నాయని అన్నారు. స్థానికంగా గ్రామంలో ఇళ్ల స్థలాలు, ఇళ్ల పట్టాలు సమస్య పైన, కొండ పోరంబోకు స్థలాలలో ఇల్లు వేసుకున్న పేదలకు సిపిఎం అండగా నిలబడిందని అన్నారు. స్థానిక సమస్యలు పరిష్కారం కావాలంటే ఎర్రజెండా అభ్యర్థులకే ఓటు వేసి గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం తాడేపల్లి మండల నాయకులు నల్లపు కిషోర్ బాబు, పల్లె కష్ణ, కంచర్ల సాంబశివరావు, ఆరుమళ్ళ నాగిరెడ్డి, జడ రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

కొలనుకొండలో


మంగళగిరిలో

నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్

మొత్తం ఓటర్లు 2,62,518

యువ ఓటర్లు 6,790

ఓటర్ స్లిప్స్ పంపిణి 40శాతం పూర్తి

5గురు అభ్యర్థులపై క్రిమినల్ కేసులు పెండింగ్

రిటర్నింగ్ అధికారి జెసి శ్యామ్‌ప్రసాద్

ప్రజాశక్తి - మాచర్ల :మాచర్ల నియోజకవర్గ పరిధిలోని అన్ని పోలింగ్ స్టేషన్స్‌లో వెబ్‌క్యాస్టింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు రిటర్నింగ్ అధికారి, పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ తెలిపారు. ఆయన తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ మాచర్ల నియోజకవర్గంలో 299 పోలింగ్ స్టేషన్లలో సిసి కెమోరాలు ఏర్పాటు చేయటం జరుగుతుందని, సిసి కెమోరా పర్యవేక్షణలోనే ఎన్నికల ప్రక్రియ జరుగుతుందని వివరించారు. కమాండ్ కంట్రోల్ రూమ్‌లో ఎన్నికల ప్రక్రియ ప్రారంభం నుండి పూర్తి అయ్యే వరకు వెబ్ క్యాస్టింగ్ పర్యవేక్షణ జరుగుతుందన్నారు. మాచర్ల నియోజకవర్గంలో ఎన్నికల నిర్వహణ ప్రశాంతంగా నిర్వహించేం దుకు ఈ ప్రక్రియను చేపట్టినట్లు తెలిపారు. వెబ్‌క్యాస్టింగ్ వలన మాస్ రిగ్గింగ్‌కు ఇక అవకాశం ఉండదన్నారు. ఒకే వ్యక్తి రెండు సార్లు ఓటు వేసేందుకు వస్తే కెమెరాలలో అతని అనవాళ్ళు ఉంటుందని, తద్వారా అతనిపై కఠినమైన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. నియోజకవర్గంలో మొత్తం 2,62,518 మంది ఓటర్ల ఉన్నారు. వీరిలో పురుషులు 1,28,639, స్త్రీలు 1,33,743, ట్రాన్స్ జెండర్లు 22 మంది ఉన్నారని తెలిపారు. ఈ సారి 18 నుండి 19 ఏళ్ళ మధ్యలో ఉన్న యువ ఓటర్లు 6,790 మంది ఉన్నట్లు తెలిపారు. మాచర్ల అసెంబ్లీకి పోటి చేస్తున్న అభ్యర్థులలో 5 గురు అభ్యర్థులపై క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉన్నట్లు ఆర్ఓ తెలిపారు. వారంతా తమ కేసుల వివరాలను దినపత్రికలలో, టివి ఛానల్స్‌లలో పోలింగ్ తేదిలోపు 3 సార్లు ప్రచురించాలని తెలిపారు. ఓటర్లకు వారి క్రిమినల్ హిస్టరి తెలియాలని ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఈ ప్రక్రియను చేపట్టినట్లు తెలిపారు. ఓటర్ల అందరికి మే 8వ తేదిలోపు ఓటరు స్లిప్స్ పంపిణి చేస్తామన్నారు. ప్రస్తుతం ఓటర్ల స్లిప్స్ పంపిణి 40 శాతం పూర్తి అయినట్లు వివరించారు.

మైనార్టీల పట్ల కూటమి వైఖరి స్పష్టంగా చెప్పాలి

వరవకట్ట ఎన్నికల ప్రచారంలో డాక్టర్ గోపిరెడ్డి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

తాము అధికారం లోకి వస్తే తెలుగు రాష్ట్రాల్లో ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేస్తామని ప్రకటిస్తున్న బిజెపి నాయకుల వైఖరిపై కూటమి పక్షాలైన టిడిపి, జనసేన అధినేతలు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ స్పష్టమైన ప్రకటన చేయాలని నరసరావుపేట వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి అన్నారు. పట్టణంలోని మైనార్టీల ప్రాంతం వరవకట్టలో డాక్టర్ గోపిరెడ్డి గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ దళితులు, గిరిజనుల కంటే తీవ్రమైన దారిద్ర్యంలో ముస్లిం సమాజం ఉందన్నారు. నాడు జస్టిస్ సచార్ కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ముస్లింలకు విద్యా ఉద్యోగ రంగాల్లో 4 శాతం రిజర్వేషన్ కల్పించా రన్నారు. ఆ రిజర్వేషన్ల ఫలితంగా నిరుపేదలైన కూలి పనులు చేసుకునే ముస్లింల పిల్లలు సైతం డాక్టర్లుగా, ఇంజినీర్లుగా ఉద్యోగాలు పొందారని, దానికి కొనసాగింపుగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాజకీయాలలో సైతం రిజర్వే షన్లు అమలు చేస్తూ చట్టసభలతో పాటు అన్ని రంగాల్లోనూ ముస్లిం లకు ప్రాధాన్యనిస్తున్నా రన్నారు. బిజెపి నాయకులు పదే పదే ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తామని ప్రకటించిన నేపథ్యం లో ఆ వ్యాఖ్యలను ఖండించి ముస్లింల ప్రయోజనాలను కాపాడాల్సిన కూటమి పక్ష నాయకులు చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ లు మౌనం వహిస్తూ అంతర్గతంగా ముస్లింల రిజర్వేషన్లు రద్దును ప్రోత్సహిస్తున్నారని అన్నారు. టిడిపికి ఓటు వేస్తే బిజెపికి వేసినట్లేనన్నారు. విద్వేషాలను రెచ్చగొట్టే పార్టీ లతో చేయి కలిపి పేద ముస్లింల ప్రయోజనాలకు భంగం కలిగించే విష సంస్కృతిని రాష్ట్రంలోకి తీసుకువస్తే చరిత్ర హీనులుగా మిగిలి పోతారన్నారు. కరోనా సమయంలో వరవకట్ట ప్రజలకు వైసిపి అండగా నిలిచిందని ప్రతి గడపకు అభివృద్ధి ,సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశామన్నారు. పట్టణ పరిధిలో అనేక మసీదులకు మరమ్మతులు చేపట్టి సొంత నిధులతో జామియా మసీదు నిర్మాణం చేశామన్నారు. 21 యాక్ట్ భూ హక్కు చట్టంపై టిడిపి అసత్య ప్రచారాలు చేస్తుందన్నారు.

గుంటూరులో చంద్రబాబు సభ ప్లాప్

అసత్య ఆరోపణలు చేశారు

గుంటూరు తూర్పు వైసిపి అభ్యర్థి నూరి ఫాతిమా

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

వైసిపి గుంటూరు తూర్పు అభ్యర్థి నూరిఫాతిమా గురువారం ప్రాంతాల్లో పర్యటించారు. ఎన్నికల ప్రచారంలో ఆమెకు మహిళలు, యువకులు, వృద్దులు ఎదురేగి స్వాగతం పలికారు. ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. ఓట్లను అభ్యర్థించారు. తనకు లభిస్తున్న ప్రజాదరణ చూస్తుంటే ఎన్‌డిఏ కూటమి ఓటమి తప్పదన్నారు. 4వ వార్డులో స్థానిక కార్పోరేటర్ మెహమూద్ ఇతర ముఖ్య నాయకులతో కలసి మారుతి నగర్ వద్ద ఎన్నికల ప్రచారంలో ఆమె పాల్గొ న్నారు. ఎమ్మెల్యే మద్దాలి గిరితో పాటు పలువురు ఆర్యవైశ్య నాయకులు కూడా ఫాతిమాకు మద్ధతు ఇచ్చారు. ఈ సందర్భంగా నూరిఫాతిమా మాట్లాడుతూ తూర్పు నియోజకవర్గంలో బుధవారం రాత్రి జరిగిన చంద్రబాబు నాయుడు మీటింగ్ ఆఫ్టర్ ఫ్లాప్ అయ్యిందని ఎద్దేవా చేశారు.14ఏళ్ల సిఎంగా చేసిన వ్యక్తికి కనీస అవగాహన లేకుండా ఎమ్మెల్యే ముస్తఫాపై ఆరోపణలు చెయ్యడం సిగ్గుచేటుగా ఉందన్నారు. నశీర్ అహ్మద్ రాసి ఇచ్చిన స్క్రిప్టు చదివే ముందు వాస్తవాలు తెలుసుకోవాలన్నారు. తమపై తప్పుడు ఆరోపణలు వారు బ్రతుకేంటో తెలుసుకొని మాట్లాడితే బాగుంటుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము రాజకీయాల్లోకి వచ్చి ఆస్తులు పోగొట్టుకున్నామని తెలిపారు. ఎమ్మెల్యే మద్దాలి గిరి, వైసిపి నాయకులు జియా ఉర్ రెహమాన్, మహిళ నాయకురాలు చిన్నమ్మాయి, సుబ్బులు ఆధ్వర్యంలో ఈస్ట్ ఎమ్మెల్యే కార్యాలయంలో తూర్పు నియోజకవర్గ పరిధిలోని 14, 57 డివిజన్లలలో టిడిపికి చెందిన 73 కుటుంబాలు నూరిఫాతిమా సమక్షంలో వైసిపిలో చేరారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం ఉంటుందని పేర్కొన్నారు. తమ పార్టీ గెలుస్తుందనే ధీమాతోనే జనసేన, టిడిపి నాయకులు ఎక్కువగా వైసిపిలో చేరుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి సుబ్బులు ,ఫారిద్, అజీస్, తోట మణికంత, సాంబిరెడ్డి నాగేశ్వరి విజయ కుమారి, నాగుల్ మీరా గోపి తదితరులు పాల్గొన్నారు.

5, 6, 7 తేదీల్లో పోస్టల్ బ్యాలెట్

8, 9 తేదీల్లో హోం ఓటింగ్ : పల్నాడు జిల్లా ఎన్నికలాధికారి ఎల్.శివశంకర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఎన్నికల విధులకు హాజరయ్యే ప్రతి ఉద్యోగి, సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే వెసులుబాటు కల్పించినట్లు పల్నాడు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎల్.శివశంకర్ అన్నారు. పోస్టల్ బ్యాలెట్, హోమ్ ఓటింగ్‌పై పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో అధికారులతో గురువారం సమీక్షించారు. 5న పీఓ, ఏపీఓ, ఓపీఓలు, మైక్రో అబ్జర్వర్‌లకు, 6న పోలీస్ సిబ్బందికి, 7న డ్రైవర్లు, క్లీనర్లు, వీడియోగ్రాఫర్లు, అత్యవసర సర్వీసుల్లో పనిచేసే 33 శాఖలకు చెందిన ప్రభుత్వ ఉద్యోగులకు, ఫెసిలిటేషన్ సెంటర్లలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌కు సదుపాయం కల్పించామని చెప్పారు. నిర్ణయించిన తేదీల్లో ఫెసిలిటేషన్ సెంటర్ల వద్ద ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఫారం 12 ద్వారా దరఖాస్తు చేసుకున్న వారందరికీ పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ఉంటుందన్నారు. నియోజకవర్గాల్లో సంబంధిత రిటర్నింగ్ అధికారులు హెల్ప్‌డెస్క్‌లు ఉదయం 9 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు ఏర్పాటు చేస్తారని తెలిపారు. పోస్టల్ బ్యాలట్‌లకు సంబంధించి పోలింగ్ స్టేషన్‌లలో అన్నీ వసతులు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నరసరావుపేట పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి కలెక్టర్ కార్యాలయంలో హెల్ప్‌డెస్క్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. నియోజకవర్గాల వారీగా.. పెదకూరపాడు నియోజకవర్గ కేంద్రంలోని జెడ్‌పి పాఠశాల, చిలకలూరిపేటకు గణపవరం జెడ్‌పి పాఠశాలలో, నరసరావుపేటకు ఎస్ఎస్ఎన్ కాలేజి, సత్తెనపల్లి జెడ్‌పి బాలికల పాఠశాల, వినుకొండ లయోలా స్కూల్, గురజాల ప్రభుత్వ జూనియర్ కళాశాల, మాచర్లలో రైల్వే గేటు వద్ద గల జెడ్‌పి బాలికల పాఠశాలలో పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ఉంటుందన్నారు.

85 ఏళ్ళు దాటిన వృద్ధులు, దివ్యాంగులు, కోవిడ్ 19 పాజిటివ్ పేషంట్లు వారు కోరుకోన్నచోట వారి ఇంటి వద్దనే వారి ఓటును వేయుటకు ప్రత్యేక పోలింగ్ టీములు ఏర్పాటు చేసి ఇళ్ల వద్దకు బృందాలను పంపుతామని చెప్పారు. వారందరికీ బిఎల్వోల ద్వారా ఫారం 12డి అందజేసి, హోం ఓటింగుకు సమ్మతి తెల్పిన వారినుండి 8,9 తేదీల్లో హోం ఓటింగ్ బృందాల ద్వారా ఇంటి వద్ద ఓటు వేయించుకొని స్వీకరిస్తామని చెప్పారు. జిల్లాలో ఇప్పటి వరకు 714 మంది 85 ఏళ్ల పైబడినవారు, 636 మంది వికలాంగులు, మొత్తంగా 1350 మంది హోం ఓటింగ్‌కు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. హోం ఓటింగ్ ప్రక్రియ 7, 8, 9 తేదీల్లో ఉంటుందన్నారు. 7వ తేదీకి ముందు రోజు ఎన్నికల సిబ్బంది హోం ఓటింగ్ వినియోగించుకునే వారికి ముందస్తు సమాచారాన్ని ఇస్తామని, ఆర్మీ ఇతర మిలటరీ సర్వీసుల్లో పనిచేసే సర్వీస్ ఓటర్లకు ఇటిపిబిఎస్ ద్వారా పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించామని అన్నారు. వీరికి ఇటిపిబిఎస్ పోర్టల్ ద్వారా పోస్టల్ బ్యాలట్‌ను ఆన్‌లైన్ ద్వారా వారికి పంపి వారినుండి పోస్టు ద్వారా పోస్టల్ బ్యాలెట్‌ను స్వీకరిస్తామని వివరించారు. పల్నాడు జిల్లాలో 1304 మంది సర్వీసు ఓటర్లు ఉన్నారన్నారు.

ప్రజల దాహార్తి తీరుస్తున్న మజ్జిగ చలివేంద్రం

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

మండలంలోని రెంటపాళ్లలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేద్రం ప్రజల దాహార్తి తీరుస్తోంది. బగ్గి వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రానికి ఎంతోమంది వస్తున్నారని, ఎండ తీవ్రత నేపథ్యంలో దాహార్తిని తీర్చుకుంటున్నారని రైతు సంఘం మండల కార్యదర్శి ఎం.నరసింహారావు అన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు వీరబ్రహ్మాం, డివైఎఫ్ఐ నాయకులు డి.అనిల్, డి.పెద్దబ్బాయి, ఐద్వా నాయకులు డి.మేరెమ్మ పాల్గొన్నారు.

కూటమి అధికారంలోకి రాగానే ధరలు తగ్గిస్తాం

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

వైసిపి పాలనలో విద్యుత్ ఛార్జీలతోపాటు నిత్యావసర సరుకుల ధరలూ పెరిగాయని, ఎన్‌డిఎ కూటమి అధికారంలోకి రాగానే ధరలు తగ్గిస్తామని కూటమి తరుపున సత్తెనపల్లి నియోజకవర్గ టిడిపి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. మండలంలోని పాకాలపాడు, పెదమక్కెన, గర్నెపూడి గ్రామాల్లో గురువారం ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. వైఎస్ జగన్‌ను ఓడించేందుకు ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని, రాష్ట్రాన్ని కాపాడేందుకు కూటమిని గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యేగా తనకు, నరసరావుపేట ఎంపీగా లావు శ్రీకృష్ణదేవరాయలుకు ఓటేయాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

ఘనంగా కోడెల జయంతి

మాజీ స్పీకర్ కోడెల శివప్రసాదరావు 76వ జయంతిని సత్తెనపల్లిలోని టిడిపి ప్రజావేదికలో గురువారం నిర్వహించారు. కోడెల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పల్నాడు ప్రాంత అభివృద్ధికి కోడెల శివప్రసాదరావు ఎనలేని కృషి చేశారని అన్నారు. ఇదిలా ఉండగా మండలంలోని వివిధ గ్రామాల్లో కోడెల జయంతి నిర్వహించారు. ఆయన విగ్రహాలకు పూలమాలలేశారు. నాయకులు వై.రామస్వామి, బి.వెంకట అప్పారావు, టి.జయప్రకాష్ నారాయణ, ఎ.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

రైల్వేలైన్ సాధన ఉద్యమానికి మద్దతు

ప్రజాశక్తి - చిలకలూరిపేట

చిలకలూరిపేటకు రైల్వే లైన్ ఏర్ప డితే ఈ ప్రాంతం మొత్తం అభివృద్ధి చెందుతుందని సివిల్ సప్లయిస్ కార్మికులు అభిప్రాయపడ్డారు. వారిని రైల్వే లైన్ సాధన సమితి కన్వీనర్ షేక్ సుభాని గురువారం కలిసి రైల్వేలైన్ ప్రాధాన్యతను వివరించారు. దానికి కార్మికులు మద్దతు తెలిపారు. అనంతరం కరపత్రాలను ఆవిష్కరించారు. రైల్వేలైన్ సాధన ఉద్యమంలో రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి రావాలని కోరారు.

ఎన్నారైల ద్వారా విదేశాల్లో రాష్ట్ర యువతకు లక్ష ఉద్యోగాలు

జీవీ ఆంజనేయులుకు మద్దతుగా ఎన్నారై టిడిపి ప్రతినిధుల ప్రచారం

ప్రజాశక్తి - వినుకొండ

ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా చంద్రబాబు ఇచ్చిన 20 లక్షల ఉద్యోగాల హామీ మేరకు కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే రాష్ట్ర యువతలో కనీసం లక్షమందికి విదేశాల్లో ఉద్యోగాలు కల్పిస్తామని ఎన్నారై టిడిపి ప్రతినిధులు అన్నారు. యువతలో నైపుణ్యాలు పెంచి యూరప్, అమెరికా, గల్ఫ్ సహా వివిధ దేశాల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. కొద్దిరోజులుగా రాష్ట్రంలో ఎన్‌రైజ్ ఏపీ పేరుతో ఊరూరా ప్రచారం నిర్వహిస్తున్న ఎన్నారై టిడిపి ప్రతినిధులు గురువారం బొల్లాపల్లి మండలంలో ప్రచారంలో ఉన్న ఎన్‌డిఎ కూటమి తరుపున వినుకొండ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి జీవీ ఆంజనేయులును కలిశారు. ఏపీ యువతకు లక్ష విదేశీ ఉద్యోగాలు కల్పిస్తామంటూ రూపొందించిన పోస్టర్లను జీవీ ఆంజనేయులు ఆవిష్కరించి మాట్లాడారు. మంచి ప్రభుత్వం ఉంటేనే రాష్ట్రానికి, యువతకు మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. నిరుద్యోగ సమస్య కీలకాంశం కావడంతో విదేశాల్లోనూ తెలుగు యువతకు లక్ష ఉద్యోగాలు అనే

సంకల్పం తీసుకున్నామన్నారు. ఎన్నారైల్లో కనీసం 5 వేలమంది తమ సంస్థల్లో ఏడాది ఐదుగురికి చొప్పున ఐదేళ్ల కాలంలో 20 మందికి ఉపాధి కల్పిస్తే సునాయాసనంగా లక్ష మందికి ఉద్యోగావకాశాలు కల్పించగలుగుతామని చెప్పారు. విదేశాల్లో ఉపాధి కల్పనకు దోహదపడే విధంగా టిడిపి చాలాకాలంగా స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను నిర్వహిస్తోందని జీవీ ఆంజనేయులు చెప్పారు.

గురజాలలో యరపతినేని కుమారుని ప్రచారం

ప్రజాశక్తి - గురజాల : ఎన్‌డిఎ కూటమి తరుపున గురజాల అసెంబ్లీ నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు విజయం కోసం ఆయన కుమారుడు నిఖిల్ ప్రచారం చేపట్టారు. స్థానిక 20వ వార్డులో ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే టిడిపికి ఓటేయాలన్నారు. గురజాల ఎమ్మెల్యేగా శ్రీనివాసరావును, నరసరావుపేట ఎంపీగా లావు శ్రీకృష్ణదేవరాయల్ని గెలిపించాలని కోరారు.

ఇండియా వేదిక అభ్యర్థి విజయం కోసం కాంగ్రెస్, సిపిఎం శ్రేణుల ప్రచారం

ప్రజాశక్తి - చిలకలూరిపేట

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఇతర పేద, బడుగు, బలహీన వర్గాల కోసం పోరాడే తనను గెలిపించాలని ఇండియా వేదిక బలపర్చిన చిలకలూరిపేట కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.రాధాకృష్ణ ఓటర్లను కోరారు. స్థానిక చాకలి కాలనీ 9వ వార్డులో కాంగ్రెస్ సిపిఎం శ్రేణులు గురువారం ఎన్నికల ప్రచారం చేపట్టాయి. ఇంటింటికీ వెళ్లి, అందర్నీ పలకరిస్తూ, కరపత్రాలు అందిస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఈ అభ్యర్థి రాధాకృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు మహాలక్ష్మి పథకం కింద ప్రతినెలా రూ.8333 చొప్పున ఐదేళ్లలో రూ.5 లక్షలు ఇస్తుందని చెప్పారు. కుల గణన చేపట్టి దాని ఆధారంగా సామాజిక, ఆర్థిక న్యాయం చేస్తుందని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల రిజర్వేషన్లపై 50 శాతం పరిమితి ఎత్తేయడమే కాకుండా ఎస్సీ, ఎస్టీలకు జనాభా దామాషా ప్రకారం బడ్జెట్ కేటాయిస్తుందని చెప్పారు. అంగన్వాడీ, మధ్యాహ్న భోజనం, ఆశా, ఇతర స్కీమ్ వర్కర్లకు కేంద్రం వాటాగా ఇప్పుడిస్తున్న దానికి రెట్టింపు జీతం ఇస్తుందని, వారి హక్కులను పరిరక్షిస్తుందని తెలిపారు. ఉద్యోగినులకు హాస్టల్ సదుపాయాలు రెట్టింపు చేస్తుందన్నారు. పంటలకు స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం మద్దతు ధర కల్పిస్తామని, రూ.2 లక్షల రైతు రుణమామాఫీ అమలు చేస్తామని, ఉద్యోగులకు సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరు ద్ధరిస్తామని తెలిపారు. సార్వత్రిక ఆరోగ్య సంరక్షణ చట్టానికి చేస్తామన్నారు. ఉపాధి హామీ చట్టం కింద రోజుకూలి రూ.400 చేస్తామని, పట్టణ ప్రాంతాలకూ ఈ చట్టాన్ని విస్తరింపజేస్తామని హామీనిచ్చారు. అసంఘటిత రంగ కార్మికులకు బీమా సదుపాయం, వికలాంగులకు రూ.6 వేల పింఛను, వృద్ధులకు రూ.4 వేల పింఛను ఇస్తామన్నారు. కేజీ నుండి పీజీ వరకు ప్రతి ఒక్కరికీ ఉచితంగా నాణ్యమైన విద్యను అందిస్తామన్నారు. ఇల్లు లేని పేదలకు రూ.5 లక్షలతో ఇల్లు కట్టిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.రాధాకృష్ణ, పట్టణ కార్యదర్శి పి.వెంకటేశ్వర్లు, నాయకులు ఎస్.లూథర్, ఇ.ప్రభాకర్‌రెడ్డి, బి.కోటానాయక్, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధిపై కోడెల చెరగని ముద్ర

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా :నరసరావుపేట, సత్తెనపల్లి నియోజకవర్గాల అభివృద్ధిపై కోడెల శివప్రసాదరావు చెరగని ముద్ర వేశారని ఎన్‌డిఎ కూటమి తరుపున నరసరావుపేట అసెంబ్లీ నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. డాక్టర్ కోడెల శివప్రసాదరావు 76వ జయంతి సందర్భంగా పల్నాడు రోడ్డులోని కమ్మ హాస్టల్‌లోని కోడెల విగ్రహానికి టిడిపి నాయకులతో కలిసి అరవిందబాబు పూలమాలలేసి నివాళులర్పించారు. 4 దశాబ్దాల పాటు నియోజకవర్గ అభివృద్ధి కోసం పాటుపడ్డారని కొనియాడారు. పల్నాడు రోడ్డులోని టిడిపి పార్లమెంట్ కార్యాలయంలో కోడెల చిత్ర పటానికి కూటమి తరుపున నరసరావుపేట పార్లమెంట్ నియోజకవర్గం టిడిపి ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవ రాయలు పూల మాల వేసి నివాళులర్పించారు. జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ జిలాని పాల్గొన్నారు.

29 మంది వాలంటీర్లు రాజీనామా

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మండల కేంద్రమైన రొంపిచర్లకు చెందిన 29 మంది వాలంటీర్లు గురువారం రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను గ్రామ కార్యదర్శి నాగేశ్వరరావుకు అందజేశారు.

నిరుపేద కుటుంబాల అండగా
డిఆర్ భీమ్‌రావ్ అసోసియేషన్ ఏర్పాటు

గల్లా జ్ఞాన శేఖర్

ప్రజాశక్తి-చేబ్రోలు

చేబ్రోలు లో నూతనంగా డిఆర్. భీమ్ రావు వెల్ఫేర్ అసోసియేషన్ మండల స్థాయిలో ఏర్పాటు చేసినట్లు అసోసియేషన్ ప్రెసిడెంట్ జ్ఞాన శేఖర్ గల్లా ఓ ప్రకటనలో తెలిపారు. పేదలకు, ఆర్థికంగా వెనుకబడిన నిరుపేద కుటుంబాలకు అండగా నిలబడేందుకు ఈ అసోసియేషన్‌ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కులమతాలతో సంబంధం లేకుండా యువత అందరికీ ఆర్ట్స్ కామర్స్ ఫైన్ ఆర్ట్స్, సైన్స్, టెక్నాలజీ, లా, మెడికల్, ఇంజినీరింగ్,ఇతర విషయాలలో అన్ని స్థాయిలలో విద్యను అందిస్తామన్నారు.

అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మరు

ప్రజాశక్తి -పొన్నూరు

ఎవరెన్ని అసత్య ప్రచారాలు చేసిన ప్రజలు నమ్మరని ఎన్నికల్లో తాను గెలిచి తీరుతానని పొన్నూరు వైసిపి అసెంబ్లీ అభ్యర్థి అంబటి మురళీకృష్ణ ధీమా వ్యక్తం చేశారు. మండలంలోని మునిపల్లె, పచ్చల తాటిపర్రు, దొప్పలపూడి, గోలమూడిపాడు గ్రామాల్లో గురువారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. జిమ్మి క్కులతో, మాయ మాటలతో గెలవాలనుకునే ప్రతిపక్షాలకు ఈ ఎన్నికలు ఒక గుణపాఠం కానున్నాయని అన్నారు. పొన్నూరు ఎమ్మె ల్యేగా తనను గెలిపిస్తే నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడతానని చెప్పారు. ఈ ప్రచార సభలో వైసిపి నాయకులు స్వరూపరాణి, బి.రవి కుమార్, పెరికల కృష్ణమోహన్, కె.రమేష్, షరాబంది పాల్గొన్నారు.

పొన్నూరు రూరల్ మండలం చిన్న ఇటికంపాడులో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి మురళీకృష్ణ సోదరి వాణిశ్రీ, కుటుంబ సభ్యు లు ప్రచారం నిర్వహించారు.వైసిపి అభ్యర్థులకు ఓటేయాలని కోరారు.

ఇందిరానగర్‌లో లావణ్య రోడ్ షో

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి అసెంబ్లీ నియో జకవర్గం నుండి పోటీ చేస్తున్న వైసిపి అభ్యర్థి మురుగుడు లావణ్య స్థానిక ఇందిరానగర్‌లో రోడ్ షో నిర్వ హించారు. ఈ సందర్భంగా జగన్ ప్రజలకు చేస్తున్న సంక్షేమ పథ కాలను వివరించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కాండ్రు కమల, వైసిపి నాయకులు ఆది, ఎం. మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

లావణ్యను కలిసిన ఎన్టీఆర్ జిల్లా చేనేత ప్రముఖులు

మంగళగిరిలో మాజీ ఎమ్మెల్యే కాండ్రు కమల నివాస గృహంలో నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మురుగుడు లావణ్యను గురువారం ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేటకు చెందిన జిల్లా వైసిపి చేనేత విభాగం నాయకులు, చేనేత సామాజిక వర్గం ప్రముఖులు కలిసి మద్దతు తెలిపారు. అనంతరం ఎన్టీఆర్ జిల్లా వైసిపి చేనేత విభాగం అధ్యక్షులు పెంటి శ్రీనివాసరావు మాట్లాడుతూ లావణ్య విజయం తథ్యమన్నారు. 30 వేల మెజార్టీతో లావణ్యను గెలిపించుకోవడానికి తమ సామాజిక వర్గానికి చెందిన యువత, యంత్రాంగం ప్రణాళికలు రూపొం దించుకున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎన్టీఆర్, గుంటూరు, కృష్ణా జిల్లాల చేనేత విభాగం రీజనల్ కోఆర్డినేటర్ వానపల్లి త్రిమూర్తులు, జగ్గయ్యపేట మండల చేనేత విభాగ అధ్యక్షులు డి.వీరాంజనేయులు, చేనేత ప్రముఖులు జె.సీతారాములు, జి.రాము, డి.పాపారావు,డి.రవి పాల్గొన్నారు.

బిసిలను ఓట్ బ్యాంక్‌గా వాడుకున్న వైసిపి

రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహణ కార్యదర్శి తాడిశెట్టి విమర్శ

ప్రజాశక్తి -పొన్నూరు

బీసీలను ఓటు బ్యాంకింగ్ కోసమే వాడుకుంటూ వైసిపి కపట ప్రేమ చూపిస్తుందని రాష్ట్ర టిడిపి కార్యనిర్వహణ కార్యదర్శి తాడిశెట్టి మురళి విమర్శించారు. గురువారం పొన్నూరు నియో జకవర్గం తెలుగుదేశం పార్టీ జనసేన బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి ధూళిపాళ్ళ నరేంద్రకుమార్, తాడిశెట్టి మురళీ గోళ్ళముడి పాడులో పర్యటించారు. అనంతరం పార్టీల శ్రేణులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు.

మున్సిపల్ చలివేంద్రంలో తాగునీరు కరువు

చలివేంద్రం ప్రారంభించాలని సిపిఎం సీనియర్ నాయకులు శివ సాంబిరెడ్డి, సుబ్రహ్మణ్యం డిమాండ్

ప్రజాశక్తి-తెనాలిరూరల్

తెనాలి పురపాలక సంఘం ఏర్పాటు చేసిన చలివేంద్రంలో తాగు నీరు ఏర్పాటు చేయాలని కౌలు రైతుల సంఘం నాయకులు ములక శివ సాంబిరెడ్డి అధికారులను కోరారు. స్థానిక ఆర్టిసి బస్టాండ్ సమీ పంలో పుర పాలక సంఘం ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని గురువారం ఆయన పరిశీలించారు. ప్రయాణికుల దాహార్తిని తీర్చే చలివేంద్రంలో తాగునీరు, నిర్వాహకులు లేరని అన్నారు. ప్రయాణికులు తాగునీరు కొనుక్కుని తాగే పరి స్థితి నెల కొందన్నారు.పురపాలిక ఏర్పాటు చేసిన చలివేంద్రంలో తాగునీటి సదుపాయం కల్పిం చాలని అధి కారులను కోరారు.

'అక్రమ మైనింగ్ కు పాల్పడ్డఅంబటి మురళి'

ప్రజాశక్తి -పొన్నూరు

పొన్నూరు నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి మురళీకృష్ణపై టిడిపి-జనసేన-బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. చింతలపూడి లోని డివిసి కళ్యాణమండపంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మురళీకృష్ణ సత్తెనపల్లిలో చేయని దోపిడీలు, దౌర్జన్యాలు, దం దాలు, అరాచకాలకు హద్దు లేవని ఆరోపిం చారు.

మహిళల వ్యక్తిగత జీవితాల్లో జోక్యం చేసుకున్న చరిత్ర ఆయనని ఆరోపించారు. అలాంటి వ్యక్తి పొన్నూరు వచ్చి అబద్దాలు చెప్తూ ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. సత్తెనపల్లిలో మురళీకృష్ణ అక్రమ మైనింగ్ నిజంకాదా? అని ప్రశ్నించారు. సత్తెనపల్లిలో జనసేన నాయకులను, కాపు సామాజిక వర్గానికి చెందిన నాయకులను వేధించిన చరిత్ర అంబటి మురళీదని అన్నారు. ఇటీవల పొన్నూరులో జరిగిన ముఖ్యమంత్రి సభలో తన సామాజికవర్గ ఓట్లు 40 వేలు ఉన్నాయంటూ కులాలను రెచ్చగొట్టే ప్రయత్నం మురళీ చేశారని విమర్శించారు.

గుండిమెడలో కూటమి ప్రచారం

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

టిడిపి మంగళగిరి అసెంబ్లీ అభ్యర్థి నారా లోకేష్ ని, గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ కు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరుతూ గురువారం సాయంత్రం ఎంటిఎంసీ పరిధిలోని గుండ మెడలో టిడిపి తాడేపల్లి మండల పార్టీ మాజీ అధ్యక్షులు కొమ్మారెడ్డి కిరణ్ ఆధ్వర్యంలో టిడిపి,జనసేన పార్టీల నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్య క్రమంలో గుంటూరు పార్లమెంట్ తెలుగు రైతు సంఘం అధ్యక్షులు కె.రాజశేఖర్‌రెడ్డి, తాడేపల్లి మండల టిడిపిఉపాధ్యక్షులు జి.రమేష్ బాబు పాల్గొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరణ

ప్రజాశక్తి - తుళ్లూరు

కూటమి బలపరిచిన తాడికొండ నియోజక వర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి తెనాలి శ్రావణ్ కుమార్,ఎంపి అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని తాడికొండ నియో జకవర్గ ఎమ్మార్పీఎస్ ఇంఛార్జి పల్లెపోగు రాజారావు అన్నారు. గురువారం తుళ్లూరులో కర పత్రాలు ఆవిష్కరించారు. కార్య క్రమంలో మండల ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి నూతక్కి బాలరాజు, ఎంఎస్పీ అధ్యక్షుడు వేల్పుల కిరణ్, చెరుకూరి సన్నీ, ప్రత్తిపాటి మహేష్ పాల్గొన్నారు.

ప్రధాన పార్టీల వైఫల్యాలే అజెండాగా బిఎస్పీ ప్రచారం

బహుజనవాదంతో సాగుతున్న సునీల్ సందీప్ ప్రచారం

ప్రజాశక్తి-తెనాలి

అధికార, ప్రతిపక్ష పార్టీల వైఫల్యాలు, బహుజనవాదం అజెండాగా బహుజన సమాజ్ పార్టీ ప్రచారం సాగుతోంది. ఆ పార్టీ తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థి కారుమంచి సునీల్ సందీప్ వినూత్న రీతిలో ప్రచారం చేస్తున్నారు. కుటుంబంలో రాజకీయ నేపథ్యం లేకున్నా అను కోకుండా కలిసి వచ్చిన అదృష్టాన్ని సద్వినియోగం చేసుకునేందుకు సర్వశక్తులూ ఒడ్డుతున్నారు. ఇప్పటికే నియోజకవర్గంలోని తెనాలి, కొల్లిపర మండలాల్లో సుడిగాలి ప్రచారం నిర్వహించారు. సునీల్ సందీప్ మరో దఫా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. అధికారం కోసం అడ్డగోలు హామీలిచ్చి, అట్టడుగు వర్గాలను ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్న పాలకపక్షం వైఖరిని తీవ్రంగా దుయ్యబడుతున్నారు. చట్టసభల్లో బహుజన వాదాన్ని వినిపించేందుకు తనను గెలిపించాలని సునీల్ సందీప్ తన ప్రచారంలో కోరుతున్నారు. 2014 ఎన్నికల్లో నియో జకవర్గంలో బహుజన సమాజ్ పార్టీ పోటీ చేసి దాదాపు 3250 పైచిలుకు ఓట్లు సాధించింది.

నేటి నుంచి కాంగ్రెస్ అభ్యర్థి సుశీల్ రాజా ప్రచారం

ప్రజాశక్తి - తుళ్లూరు

సిపిఎం,సిపిఐ బలపరిచిన తాడికొండ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి మంచాల సుశీల్ రాజా శుక్రవారం నుంచి ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. వెంకటపాలెంతో పాటు మందడం, వెలగపూడి, మల్కాపురం, రాయపూడి గ్రామాల్లో ప్రచారం నిర్వహించి, కాంగ్రెస్ మ్యానిఫెస్టో ప్రతులను ప్రజలకు అందజేస్తారు.

ఎమ్మెల్సీ రామారావుకు సత్కారం



ప్రజాశక్తి-తెనాలి

పట్టణంలో ఓ ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఎమ్మెల్సీ దువ్వారపు రామారావును టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి ఈదర వెంకట పూర్ణచంద్ సత్కరించారు. ఈ సందర్భంగా పూర్ణచంద్ మాట్లాడుతూ తెనాలి వచ్చిన రామారావును తమ కార్యా లయానికి ఆహ్వానించామని, రాజకీయపరమైన పలు అంశాలను చర్చించామన్నారు.

దోమతెరల పంపిణీ

ప్రజాశక్తి-తెనాలి

స్థానిక చెంచుపేటకు చెందిన స్వచ్ఛంద సేవా సంస్థ శ్యామ్ అండ్ జైన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం పేదలకు దోమతెరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ అలెగ్జాండర్ మాట్లాడుతూ మెదడువాపు, చికున్ గున్యా, డెంగీ, మలేరియా, జికా వైరస్ వంటి వ్యాధులకు దోమలు కారణమని, వాటి నియంత్రణకు సంస్థ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా మోహన్‌దాస్ కుటుంబ సభ్యుల సహకారంతో దోమతెరలు పంపిణీ చేసినట్లు చెప్పారు.

FORMAT C-1
(FOR CANDIDATE TO PUBLISH IN NEWS PAPERS & TV)
DECLARATION ABOUT CRIMINAL CASES
as per the judgment dated 25th September 2018 of Hon'ble Supreme Court in WP(civil) No. 532 of 2011 (Public interest foundation other Vs Union INDIA #another)

Name and Address of Candidate : MADDULA RADHA KRISHNA ,
#26-331, SUBBAIAH THOTA,
Chilakaluripet Town & Mandalam
Palnadu Dt
Name of Political Party : INDIAN NATIONAL CONGRESS
Name of the Election: GENERAL ELECTION 2024 (Legislative Assembly of Andhrapradesh)
Name of the constituency : 96-CHILAKALURIPET
I, MADDULA RADHA KRISHNA a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

A. PENDING CRIMINAL CASES

SL.No.	Name of court	Case no	Status of case	Sections of act concerned and brief description of offence(s)
1	2ND CLASS MAGISTRATE COURT CHILAKALURIPET	STC NO. 577/ 2022 IN Cr.NO.124/2020	SUMMONS OF ACCUSED IS PENDING	U/S 188,270,271,OF IPC, SEC.51 (B) OF DISASTER MANAGEMENT ACT 2005, SEC-3 OF EPIDEMIC DISEASES ACT -1897 SEC:188 OF IPC, Disobedience to an order lawfully promulgated by a public servant if such disobedience obstruction annoyance or injury to person lawfully employed, if such disobedience cause danger to human life ,health or safety etc. Sec270 OF IPC :- malignantly doing any act known to be likely to spread infection of any disease dangerous to life

B. DETAILS ABOUT CASES OF CONVICTION FOR CRIMINAL OFFENCES

Sl.no.	Name of court &date(s)of order (s)	Description of offence(s)&punishment imposed	Maximum punishment imposed
1.	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE

ఆర్‌విఆర్ అధ్యాపకురాలికి డాక్టరేట్

ప్రజాశక్తి-గుంటూరు

ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజిలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న పి.ఎస్.సుభాషిణి పెదలంక కి జెఎన్‌టియు డాక్టరేట్ ప్రదానం చేసింది. సుభాషిణి 'స్పీకర్ రికగ్నిషన్ యూజింగ్ మెషిన్ లెర్నింగ్ అల్గరిథమ్స్' అనే అంశంపై పరిశోధన చేశారు. ఆమెకు ఆర్‌విఆర్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.సత్యసాయి రామ్ గైడ్‌గా వ్యవహరించారు. ఈ సందర్భంగా కళాశాలలో పిహెచ్‌డి కలిసి స్టాఫ్ మొత్తం 144 మంది ఉన్నారని, పరిశోధనలను ప్రోత్సహిస్తున్నామని కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ తెలిపారు. సుభాషిణికి కళాశాల సెక్రెటరీ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్ తదితరులు అభినందనలు తెలిపారు.

ఇంటి నుండే ఎంప్లాయిమెంట్ రిజిస్ట్రేషన్

ప్రజాశక్తి-గుంటూరు

ఎంప్లాయ్‌మెంట్ రిజిస్ట్రేషన్, రెన్యువల్ కోసం కార్యాలయానికి వచ్చే పనిలేకుండా, ఆన్‌లైన్ ద్వారా చేసుకోవచ్చని జిల్లా ఉపాధి కల్పన అధికారి కె.రఘు ఒక ప్రకటనలో తెలిపారు. పది, ఇంటర్ డిగ్రీ, పీజీ ఉత్తీర్ణులైన వారు www.employment.ap.gov.in వెబ్‌సైట్ సందర్శించి, సులభంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చన్నారు. వెబ్‌సైట్‌లోకి వెళ్లి మొబైల్ నెంబర్, ఈమెయిల్, ఆధార్ నంబర్లు నమోదు చేసి లాగిన్ కావాల్సి ఉంటుందన్నారు. తర్వాత పూర్తి వివరాలు నింపితే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి అవుతుందన్నారు. అలాగే ఈ సైట్ నుండి జాబ్‌మేళాలు జరిగే ప్రదేశాల సమాచారం కూడా అభ్యర్థులకు నేరుగా చేరుతుందన్నారు. రెన్యువల్ కూడా ఆన్‌లైన్ పోర్టల్‌లోనే చేసుకోవచ్చని చెప్పారు. ఎంప్లాయిమెంట్, రెన్యువల్ ఆన్‌లైన్ పోర్టల్‌లో రిజిస్టర్ అయిన 48 గంటలలోపు ఎంప్లాయిమెంట్ కార్డు జనరేట్ అవుతుందని, కావున యువతీ, యువకులు ఈ ఆన్‌లైన్ ఎంప్లాయిమెంట్ పోర్టల్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

కార్మికుల పనివేళలు మార్పు చేయాలి

ప్రజాశక్తి-గుంటూరు

ఉష్ణోగ్రతలు, వడగాల్పులు అధికంగా ఉన్నందున వివిధ రంగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికుల పనివేళలను రీషెడ్యూల్ చేయాలని కార్మిక శాఖ సంయుక్త కార్మిక కమిషనర్ ఎస్.శ్రీనివాస్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రోజువారీ భవన నిర్మాణ కార్మికులు, సంఘటిత, అసంఘటిత రంగాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల రక్షణకు, ఇటుకల బట్టీలు, దుకాణాలు, సంస్థలు, పరిశ్రమల యజమానులకు పలు మార్గాదర్శకాలు సూచనలు చేశామని పేర్కొన్నారు. కార్మికులపై ఎండ తీవ్రత ప్రతికూల ప్రభావం పడకుండా చూడాల్సిన బాధ్యత యాజమాన్యంపై ఉందన్నారు కష్టమైన పనులు చేసే కార్మికులు పనివేళలు మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకూ మార్పు చేసి పనికి దూరంగా ఉంచాలని సూచించారు. పని ప్రదేశంలో నీడ ఉండేలాగ, ఎండతీవ్రత తక్కువగా ఉన్న సమయంలో పనిచేసేలా చూడాలని, అవసరాల మేరకు తాగునీటి సౌకర్యం కల్పించాలని, భవన నిర్మాణ కార్మికులకు అత్యవసర ఐస్ ప్యాక్స్ అందించాలని ఆదేశించారు. ఆరోగ్యశాఖ సమన్వయంతో కార్మికులకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, కార్మిక శాఖ జారీ చేసిన మార్గదర్శకాలు ప్రతి యజమాని పాటించాలని పేర్కొన్నారు.

ఫోన్లు అందచేస్తున్న డిఎంహెచ్‌ఒ

ఆశాలకు మొబైల్ ఫోన్లు

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలో కొత్తగా నియమితులైన ఆశా కార్యకర్తలకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.విజయలక్ష్మి గురువారం తన ఛాంబర్‌లో మొబైల్ ఫోన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిఎంహెచ్‌ఒ మాట్లాడుతూ కొత్త ఆశాలు మొబైల్ ఫోన్లు ఉపయోగించి, వందశాతం ఈ-ఆశా యాప్‌లో డేటా అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పిఒడిటిటి డాక్టర్ కె.వి.సుబ్బరాజు, డిపిహెచ్‌ఎస్‌ఒ కె.శాంతకుమారి, డిసిఎం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఏసీ కాలేజీని సందర్శించిన ఎన్నికల పరిశీలకులు కార్తీక

ప్రజాశక్తి-గుంటూరు

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా గుంటూరు తూర్పు నియోజకవర్గంకు సంబంధించి ఈవిఎంల కమిషనింగ్ కేంద్రమైన ఏసికాలేజిని కేంద్ర ఎన్నికల పరిశీలకులు ఎస్.పి.కార్తీక గురువారం రిటర్నింగ్ అధికారి కీర్తి చేకూరితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల పరిశీలకులు ఏసి కాలేజిలో ఈవిఎంల తాత్కాలిక స్ట్రాంగ్‌రూమ్‌లో ర్యాండమైజేషన్ మేరకు ఈవిఎంలను, వివిప్యాట్‌లు, సియులను ఆర్డర్‌లో ఏర్పాటు చేయడం పరిశీలించారు. అనంతరం ఈవిఎంల కమిషనింగ్ హాల్ పరిశీలించి కమిషనింగ్ వేగంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని, సిబ్బంది అందరూ ఎన్నికల విధుల గుర్తింపు కార్డ్ లు ధరించాలన్నారు. తూర్పు నియోజకవర్గంలోని పోలింగ్ బూత్ లు, అవసరమైన ఈవిఎంలు, కమిషనింగ్ కు తీసుకుంటున్న చర్యలు వివరించారు. పర్యటనలో ఏఆర్‌ఒ, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఏసిపి మురళి, ఈ.ఈ. సుందర్రామిరెడ్డి, ఎంహెచ్‌ఒ(ఎఫ్‌ఏసి) మధుసూదన్, డిఈఈ రమేష్ బాబు, ఏఈ సునీల్ కుమార్ పాల్గొన్నారు.

కమిషనర్‌తో మాట్లాడుతున్న అబ్జర్వర్

నోడల్ అధికారులతో ఎన్నికల పరిశీలకుల సమావేశం

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎం.వేణుగోపాల్‌రెడ్డి తాడికొండ, ప్రత్తిపాడు, గుంటూరువెస్ట్, గుంటూరు ఈస్ట్ అసెంబ్లీ నియోజకవర్గాల ఎన్నికల పరిశీలకులు కార్తీకా, మంగళగిరి, పొన్నూరు, తెనాలి అసెంబ్లీ నియోజకవర్గముల ఎన్నికల పరిశీలకులు నీరజ్‌కుమార్, గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ పోలీస్ పరిశీలకులు సత్యరత్ అనురుథ్ పంకజ్, జిల్లా ఎస్పీ తుషార్ డూడీతో కలసి నోడల్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తాడికొండ, ప్రత్తిపాడు, గుంటూరువెస్ట్, గుంటూరు ఈస్ట్ అసెంబ్లీ నియోజకవర్గాల ఎన్నికల పరిశీలకులు కార్తీకా మాట్లాడుతూ ఎక్సైజ్ నోడల్ అధికారులు అనధికార మద్యం సరఫరాను అరికట్టేందుకు నిరంతరం నిఘా పెట్టి తనిఖీలు నిర్వహించాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలను గుర్తించి కేసులు నమోదు చేయాలన్నారు. మంగళగిరి, పొన్నూరు, తెనాలి అసెంబ్లీ నియోజకవర్గాల పరిశీలకులు నీరజ్ కుమార్ మాట్లాడుతూ వేసవి కాలం దష్ట్యా ఓటర్లకు ఇబ్బందులు లేకుండా చేపట్టిన సౌకర్యాలపై విస్తత స్థాయిలో స్వీప్ యాక్టివిటీస్ ద్వారా ప్రచారం నిర్వహించాలన్నారు. పోస్టల్ బ్యాలెట్, హెూం ఓటింగ్‌పై సంబంధిత సిబ్బందికి పూర్తి స్థాయిలో శిక్షణ అందించాలన్నారు. విభిన్న ప్రతిభావంతులకు స్పెక్ట్రమ్ యాప్ పై అవగాహన కల్పించాలన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల పరిశీలకులు తెలియజేసిన అంశాలను పూర్తి స్థాయిలో అమలుకు నోడల్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్‌కు కొద్ది రోజుల సమయం ఉన్నందున నోడల్ అధికారులు పూర్తి స్థాయిలో ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం బాధ్యతగా విధులు నిర్వహించాలన్నారు. సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ (ట్రైనీ) పవార్ స్వప్నిల్ జగన్నాథ్, మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ నోడల్ అధికారి పి శైలజ, వివిధ విభాగాల నోడల్ అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ తదితరులు

కొత్త క్రిమినల్ చట్టాలపై న్యాయమూర్తులకు అవగాహన తరగతులు

ప్రజాశక్తి-గుంటూరు లీగల్

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు సీనియర్ న్యాయవాది, ఆంధ్రప్రదేశ్ జ్యుడీషియల్ అకాడమీ ప్రెసిడెంట్ జస్టిస్ ఉపమాక దుర్గాప్రసాద్‌రావు గురువారం న్యాయమూర్తులకు కొత్త క్రిమినల్ చట్టాలపై ఏర్పాటు చేసిన శిక్షణ ప్రారంబోత్సవంలో పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమం మంగళగిరిలోని జ్యుడీషియల్ అకాడమీలో ప్రారంభమైంది. ఈ సందర్భంగా దుర్గాప్రసాద్‌రావు మాట్లాడుతూ 2024 జులై 1 నుండి కొత్త చట్టాలు అమలులోకి వస్తాయన్నారు. ఈ నేపథ్యంలో ఆయా చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. భారతీయ న్యాయ సంహిత-2023, భారతీయ న్యాయసురక్షా సంహిత-2023, భారతీయ సాక్ష్య అధినియం-2023 చట్టాలను అందులోని కొన్ని అంశాలను సూక్ష్మంగా ప్రస్తావిస్తూ న్యాయాధికారులు కొత్త చట్టాల అమలులో కొన్ని రకాలైన సందర్భాలను సమయస్ఫూర్తితో పరిపూర్ణ జ్ఞానంతో ఎదుర్కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ పొందిన న్యాయాధికారులు తమ సంబంధిత జిల్లాల్లో మిగిలిన న్యాయమూర్తులకు అవగాహన కల్పించాలని సూచించారు. 2, 3 తేదీల్లో ఎంపిక చేసిన వారికి ప్రత్యక్షంగా, 4వ తేదీన రాష్ట్రంలోని న్యాయమూర్తులకు ప్రత్యక్షంగా, దృశ్య శ్రవణ, మాధ్యమాల ద్వారా అవగాహన కల్పిస్తామని ఏపి జ్యుడీషియల్ అకాడమీ డైరెక్టర్ ఎ.హరిహరినాథ శర్మ తెలిపారు.

మాట్లాడుతున్న దుర్గాప్రసాద్‌రావు

నేటి నుండి హోం ఓటింగ్

- గుంటూరు తూర్పు, పశ్చిమలో 16 బృందాలు ఏర్పాటు

ప్రజాశక్తి-గుంటూరు :సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా నేటి నుండి ప్రారంభమయ్యే హెూం ఓటింగ్‌ని రహస్య ఓటింగ్ విధానంలో చేపట్టాలని, హెూం ఓటింగ్ సమయంలో పోటీలో ఉన్న అభ్యర్థులు, వారి పోలింగ్ ఏజంట్లు కూడా ఉంటారన్నారు. నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కీర్తి చేకూరి తెలిపారు. గురువారం జిఎంసి కౌన్సిల్ సమావేశ మందిరంలో హెూం ఓటింగ్‌పై ఏఆర్‌ఓలు, సెక్టార్ అధికారులు, హెూం ఓటింగ్ బందాల సభ్యులకు, బిఎల్‌ఓలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ హెూం ఓటింగ్ సమయంలో పూర్తి స్థాయిలో వీడియోగ్రఫీ రికార్డ్ చేయబడుతుందని, ఓటు వేసే వారికి ప్రత్యేక కంపార్ట్మెంట్ ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. శాంతి భద్రతల పర్యవేక్షణకు పోలీసు సిబ్బంది ఉంటారన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనలను తుచ తప్పకుండా కఠినంగా అమలు చేయాల్సిందేనని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో 5 బందాలను ఏర్పాటు చేశామని, ఒక్కో బందానికి రూట్ మ్యాప్ సిద్దం చేశామని, పోలింగ్ స్టేషన్ల వారీగా విధులు కేటాయించబడిన సిబ్బంది సంబందిత బిఎల్‌ఓలతో సమన్వయం చేసుకోవాలన్నారు. బిఎల్‌ఓలు తమ పరిధిలోని హోం ఓటర్లకు ఓటింగ్ విధానం, ఏ రోజు ఓటు వేయాలి, అవసరమైన గుర్తింపు కార్డులు అందుబాటులో ఉంచుకునేలా అవగాహన కల్గించాలన్నారు. సమావేశంలో ఏఆర్‌ఓలు భీమరాజు, ప్రదీప్ కుమార్, వెంకటలక్ష్మీ, డిప్యూటీ కమిషనర్ టి.వెంకట కృష్ణయ్య పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కమిషనర్

పశ్చిమలో 11 బృందాలు..

గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో నిర్వహించే హెూం ఓటింగ్‌ను పకడ్బందీగా నిర్వహించడానికి 11 బందాలను ఏర్పాటు చేశామని నగర పాలక సంస్థ అదనపు కమిషనర్, పశ్చిమ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కె.రాజ్యలక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలియచేశారు. ఉదయం 7 గంటల నుండి హెూం ఓటింగ్ ప్రారంభమౌంతుందని, హెూం ఓటింగ్ ను రహస్య ఓటింగ్ విధానంలో చేపడతామని తెలిపారు.పోలింగ్ స్టేషన్ల వారిగా విధులు కేటాయించబడిన సిబ్బంది సంబందిత బిఎల్‌ఓలతో సమన్వయం చేసుకోవాలన్నారు.

మైనారిటీల అభ్యున్నతికి కృషి : నశీర్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా గుంటూరు తూర్పు నియోజకవర్గం అంబేద్కర్ నగర్ టిడిపి అభ్యర్థి నశీర్ అహ్మద్ గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. టిడిపి,జనసేన మేనిఫెస్టోను ప్రచారం చేశారు. నసీర్ మాట్లాడుతూ బుధవారం రాత్రి టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు రోడ్ షోకు ప్రజల నుంచి స్పందన వచ్చిందన్నారు. అంబేద్కర్ నగర్ ప్రాంతంలో అభివృద్ధి అటుకెక్కిందని ప్రజలు కనీస సదుపాయాల లేక అవస్థలు పడుతున్నారన్నారు. సొంత నివాసంలో ఉన్న ఎంతోమందికి పట్టాలు లేవని కూటమి అధికారంలోని వారందరికీ రిజిస్ట్రేషన్లు చేపించే బాధ్యత తీసుకుంటామని తెలియచేశారు. డివిజన్ నాయకులు వేల్చూరి కిరణ్, చాట్ల విజయబాబు నందూరి సుబ్రహ్మణ్యేశ్వర రావు, కొల్లా శ్రీనివాసరావు, నల్లపనేని విజయలక్ష్మి, కంపా ముత్తారావు, గడ్డం రోశయ్య,యంపరాల శ్రీనివాసరావు, పుట్టా దుర్గా ప్రసాద్, మాలకొండయ్య, ఈదర త్రినాథ్, పాకనాటి రమాదేవి, మేకల సామ్రాజ్యం తదితరులు పాల్గొన్నారు.

ఈవిఎంల కేటాయింపు పూర్తి

ప్రజాశక్తి-గుంటూరు :సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాలకు ఈవిఎంల ర్యాండమైజేషన్ మేరకు ఈవిఎంలను కమిషనింగ్ ఏర్పాట్లు చేస్తున్నామని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కీర్తి చేకూరి తెలిపారు. స్థానిక ఏసి కాలేజిలో జరగనున్న ఈవిఎంల కమిషనింగ్ ఏర్పాట్లపై తూర్పు నియోజకవర్గంలోని పోటీలో ఉన్న అభ్యర్థులు, ఎలక్షన్ ఏజంట్ల సమక్షంలో, అధికారులతో కలిసి తూర్పు నియోజకవర్గ ఈవిఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌ని ఓపెన్ చేసి, తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, గుంటూరు తూర్పు నియోజకవర్గంలో పోలింగ్ కేంద్రాల వారిగా ఈవిఎంల ర్యాండమైజేషన్ పూర్తి అయిందని, ఏసి కాలేజిలోని తాత్కాలిక స్ట్రాంగ్ రూమ్‌లోని ఈవిఎంల కమిషనింగ్ ఈనెల 3 తేదీ చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సెక్యూరిటి సిబ్బందితో మాట్లాడుతూ స్ట్రాంగ్ వద్ద నిరంతరం భద్రత ఉండాలని, రిటర్నింగ్ అధికారి ఆధీకత గుర్తింపు కార్డ్ ఉన్న వారిని మాత్రమే స్ట్రాంగ్ రూమ్ పరిసరాల్లోకి అనుమతించాలని స్పష్టం చేశారు. పర్యటనలో ఏఆర్‌ఓ, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఏసిపి మురళి, డిఈఈ రమేష్ బాబు, ఏఈ సునీల్ కుమార్ పాల్గొన్నారు.